# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 32 ❖ Issue - 11 ❖ February 2026




OWN AN
AWARD-WINNING FRANCHISE
bestbrains LEARNING CENTERS
NOW ENROLLING!
bestbrains
123-456-0000
bestbrains
123-456-0000
FREE Placement Test
Certified Teachers
Real Classroom Teaching
Non-Repetitive Curriculum
MATH
CODING
ABACUS
Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024
With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.
bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-32 Issue-11
February 2026

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org


*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




ముఖచిత్రం
*చేదుకో కోటయ్యా! చేదుకో!!*
*అంటూ నినదించిన కోటప్పకొండ*
*శివరాత్రి తిరణాల ప్రభల వైభవం*



**వైభవంగా తానా మిడ్-అట్లాంటిక్ సంక్రాంతి సంబరాలు**
16





**న్యూయార్క్‌లో తానా సీపీఆర్, ఏఈడీ ప్రోగ్రామ్**
20

**తానా ఆధ్వర్యంలో ఏఐ పైథాన్ వర్క్‌షాప్**
22





**న్యూజెర్సీలో తానా ఆహార పంపిణీ**
26

నివాళి
**వేలూరి వెంకటేశ్వరరావు**
30




## ఇంకా...


Editorial ... 05
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
కథ
గోమేజ్ ఎప్పుడొస్తాడో?
- వేలూరి వెంకటేశ్వరరావు ... 34
వంశీ పాలమారిన జ్ఞాపకాలు
పిఠాపురం నూర్జహాన్ సెంటు ... 42
*Poem*
Life's Canvas
- *Sindhu Pullapantula* ... 51
జ్ఞాపకాలు
ఓ చలిరాత్రి...
- ఎ. జగన్నాథ శర్మ ... 52
కథ
వాంటేజ్ పాయింట్
- కరుణకుమార్ ... 54
సినిమా
తెలుగు చిత్రసీమలో కొత్త సంగీతం
- జలపతి ... 66





## సంపాదకీయం

గత దశాబ్దకాలంగా తెలుగు సినిమా దశ, దిశ మారుతోంది. ఆ మార్పు ఇటీవల కాలంలో స్పష్టంగా కనబడుతోంది. ఒకవైపు పెద్ద పెద్ద తారాగణంతో, పెద్ద దర్శకులు, వందలకోట్ల బడ్జెట్‌తో సినిమాలు నిర్మిస్తుండగా, మరోవైపు ఇప్పుడిప్పుడే సినిమా రంగంలోకి అడుగు పెడుతున్న యువ దర్శకులు కొత్త కథలతో, కొత్త ఆలోచనలతో సినిమాలు తీస్తున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలు కేవలం మార్కెట్ లక్ష్యంతోనే నిర్మిస్తుంటే, ఈ యువ దర్శకులు తమ ప్రతిభను నిరూపించుకోవాలనే తపనతో సినిమాలు తీస్తున్నారు. ఈ రెండింటికీ తేడా కొట్టొచ్చినట్టు కనబడుతూనే ఉంటుంది. అలా కొత్త దర్శకులు తీస్తున్న సినిమాలకు నటీనటుల దగ్గర నుంచి సాంకేతిక నిపుణుల వరకూ దాదాపు అందరూ సినిమారంగానికి కొత్తగా పరిచయమవుతున్నవారే, ముఖ్యంగా సంగీత దర్శకులు. ఆ సంగీత దర్శకుల గురించి సమగ్రమైన వ్యాసం ఈ సంచికలో చదవచ్చు.

తెలుగు సాహితీరంగానికి, మరీ ముఖ్యంగా అమెరికాలోని తెలుగు సాహిత్యరంగానికి పెద్దదిక్కు వంటి వేలూరి వెంకటేశ్వరరావు తన 88వ ఏట ఫీనిక్స్‌లో ఈ నెలలో మరణించారు. డయాస్పోరా పదాన్ని తెలుగుకథకు అన్వయించి, విప్పి చెప్పినవారిలో ఆయన ముఖ్యులు. న్యూక్లియర్ సైంటిస్ట్ అయినప్పటికీ, ఆయన ఆలోచనలన్నీ సాహిత్యం చుట్టూ తిరిగేవి. కథలు రాశారు. కవిత్వం, సాహిత్యవ్యాసాలు రాశారు. చిత్రకళమీద అథారిటీ అనదగ్గ వ్యాసాలూ రాశారు. ఒరియా కవిత్వాన్ని నేరుగా తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగులో దాదాపు తొలి అంతర్జాల పత్రిక అనదగ్గ ఈమాటకు మొదటి సంపాదకులు. పూర్ణ జీవితం అనుభవించి, సాహిత్యజీవితంలో తనదైన ముద్ర వేసి, సాహితీవేత్తలకు తలలో నాలికలా మెదిలిన ఆయన నిష్క్రమణ పెద్ద లోటే. వారికి తానాపత్రిక నివాళి అర్పిస్తోంది.

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి




ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits





## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt



# TANA KALASALA
## INDIAN DANCE AND MUSIC COURSES

In Affiliation with

**SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM**

Tirupati, Andhra Pradesh, India

(Accredited by NAAC with "A" Grade)

## ADVANCED DIPLOMA COURSES IN DANCE & MUSIC

**KUCHIPUDI | BHARATANATYAM | CARNATIC VOCAL | VEENA**



**2025 - 2026 ACADEMIC YEAR | ADMISSIONS NOW OPEN**



**https://kalasala.tana.org/registration**

### PROGRAM HIGHLIGHTS

- University diploma course from a reputed University in Tirupati, India.
- Curriculum carefully designed keeping in mind the lifestyle and academic workload of kids in the USA
- Continue pursuing your passion with your Own Guru
- Continuous support to gurus and students with learning material for theory and practical exams

### BENEFITS TO GURUS

- Structured curriculum to support year long teaching for their students
- Opportunity to Promote their school's affiliation with reputed University
- Network with University faculty
- Affiliation with largest Indo-American non-profit Organization in North America, TANA
- Dedicated web page to promote gurus on TANA website
- Opportunities for their students to participate in any upcoming TANA events

**Structured learning to Enrich Your Inner Creativity and Passion for Dance and or Music**

**Dr. NAREN KODALI** President

KALASALA TEAM

**MALATHI NAGABHIRAVA - Chair**

**RAVINDRA CHITTURI - Co-Chair**

**National Coordinators:**

**VENKAT AVIRNENI | RAMA PRATHIPATI | SWAROOP MANCHIKANTI**

for More Details

visit : www.tana.org

email : kalasala@tana.org

Call : (612) 562-9924

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027


**Naren Kodali**
*President*


**Srinivas Lavu**
*Executive Vice President*


**Niranjan Srungavarapu**
*Past President*


**Sunil Pantra**
*Secretary*


**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*


**Lokesh Konidala**
*Joint Secretary*


**Rajesh Yarlagadda**
*Joint Treasurer*


**Sai Bollineni**
*Community Service Coordinator*


**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*


**Sohini Ayinala**
*Women Services Coordinator*


**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*


**Krishna Prasad Sompally**
*International Coordinator*


**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*


**Madhuri Yeluri**
*Health Services Coordinator*


**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*


**Paramesh Devineni**
*Media Coordinator*


**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*


**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*


**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*


**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS




**Sudheer Chand Narepalepu**
*New Jersey*




**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027




**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Dr. Prasad Nalluri**
*Chairman*



**Bhakta Balla**
*Secretary*



**Srinivasa Oruganti**
*Treasurer*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ______________________________ Phone: ______________________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!


TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
రైతుకోసం
తానా
SCAN FOR DONATION
SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.
PER EACH
POWER SPRAYER WITH
PROTECTIVE KIT
$100
MASK
GLOVES,
GOGGLES
TORCH LIGHT
UMBRELLA
Donate: https://tana.org/donation/tana/80
RAJA KASUKURTHI
TANA Secretary
Project Coordinator
RAMANA ANNE
Rythu Kosam Chair
(704) 245-3891
Dr. JANAIAH KOTA, Ph.D
Rythu Kosam Advisor
(614) 499-7733
ANIL YALAMANCHILI
Rythu Kosam Advisor
(216) 256-3821
VENKAT KOSARAJU
Rythu Kosam Co-Chair
(614) 535-7129
PRASAD KOLLI
Rythu Kosam Co-Chair
(402) 807-6162
VEERALENIN THULLURI
Rythu Kosam Co-Chair
(708) 528-9446
PREM KONDREDDI
Rythu Kosam Co-Chair
(201) 286-7760
SRINIVAS CHOWDARY YALAMANCHI
Rythu Kosam Co-Chair
(302) 753-4886
SUDHAKAR BODDU
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# వైభవంగా తానా మిడ్-అట్లాంటిక్ సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాలను చూడటానికి వచ్చిన జన సందోహం, మరోవైపు తమ ఆటపాటలతో మైమరపింప జేసిన చిన్నారులతో తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అలరించాయి. వెస్ట్ చెస్టర్‌లో జనవరి 17వ తేదీన జరిగిన సంక్రాంతి సంబరాల్లో దాదాపు 1500మందికి పైగా హాజరైన జన సందోహం నిర్వాహకులకు, కళాకారులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. దానికితోడు సంక్రాంతి థీమ్ ను ప్రతిబింబించేలా చేసిన కార్యక్రమాలు, పోటీలు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.

తానా మిడ్ అట్లాంటిక్‌కు చెందిన బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి ఆధ్వర్యంలో తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, తానా బెనిఫిట్ కో ఆర్డినేటర్ వెంకట్ సింగుల మార్గదర్శకత్వంలో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూనే మరోవైపు చిన్నారులు పాడిన సినిమా పాటలు ఎంతో మందిని అలరింపజేశాయి. యాంకర్లు శ్వేత కొమ్మోజి, మనీషా మేక కూడా కార్యక్రమాల విజయానికి తమ వంతుగా వ్యాఖానాలను జోడించి ప్రేక్షకుల మనస్సులను దోచుకున్నారు. సాంప్రదాయ భోగిపళ్లు కార్యక్రమంలో ఎంతోమంది పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు వారిపై భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు.

సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలు, కిడ్స్ విలేజ్ థీమ్ కాంటెస్ట్‌కు మంచి స్పందన వచ్చింది. ఎంతోమంది తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని తానా నాయకులు అభినందించారు. ఇటీవల తానా మిడ్ అట్లాంటిక్ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఫుడ్ బ్యాంకుల కోసం 7,000 పౌండ్లకు పైగా ఆహారాన్ని విరాళంగా సేకరించడంలో ప్రతిభ కనబరిచిన యువ వలంటీర్లను ఈ సంక్రాంతి వేడుకల్లో సత్కరించారు. వెస్ట్ వైట్ ల్యాండ్ టౌన్‌షిప్ బోర్డ్ ఆఫ్ సూపర్ వైజర్స్ వైస్-ఛైర్ మిస్టర్ రాజేష్ కుంభార్దరే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి వలంటీర్లను సత్కరించారు.

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి తదితరులు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించిన తానా మిడ్-అట్లాంటిక్ టీమ్‌ను అభినందించారు. ఈవెంట్ కోఆర్డినేటర్లు సురేష్ యల




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
Telugu Association of North America


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
సంక్రాంతి


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
సంక్రాంతి సంబరాలు
KIDS VILLAGE THEME CONTEST
భోగి పళ్ళు
ముగ్గుల పోటీలు


TELUGU ASSOCIATION OF NORTH AMERICA








మంచిలి, కృష్ణ నందమూరితో పాటు మిడ్ అట్లాంటిక్ టీమ్ నాయకులు, వలంటీర్లు ఈ వేడుకల విజయానికి కృషి చేశారు. ఈ వేడుకలకు గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహ రించిన క్రాస్ రోడ్స్, గోల్డెన్ స్పాన్సర్స్ గా ఉన్న శ్రీధర్ అంచూరి, సురేష్ బందుగులకు, కమలం ది డెకర్ కంపెనీకి, అతిథు లకు, వలంటీర్లకు, కమ్యూనిటీ నాయ కులకు, ఈ వేడుకకు సహకరించిన అందరికీ తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ధన్య వాదాలు తెలియజేసింది.

తానా మిడ్ అట్లాంటిక్ టీమ్- సరోజ పావులూరి, దీప్తి కోక, మనీషామేక, శైలజ కస్తూరి, సునీత వాగ్వాల, మైత్రి నూకల, బిందు ఆలపాటి, రమ్య మాలెంపాటి, ఇందు సందడి, రాణి తుమ్మల, భవానీ క్రొత్తపల్లి, అనుపమ యలమంచి, భవానీ మామిడి, నీలిమ వోలేటి, రవీన తుమ్మల, శ్రావణి రాయలతోపాటు, విశ్వనాథ్ కోగంటి, శ్రీధర్ సాధినేని, శ్రీకాంత్ గూడురు, గోపి వాగ్వాల, ప్రసాద్ క్రొత్తపల్లి, కోటి యాగంటి, వెంకట్ ముప్పా, రమేష్ గుట్ట, శ్రీనివాస్ కోట, శ్రీనివాస్ అబ్బూరి, ప్రసాద్ కస్తూరి, రంజిత్ కోమటి, రంజిత్ మామిడి, మూర్తి నూతనపాటి, చందు భాతుస్కర్, సంతోష్ రౌతు, సత్య పొన్నగంటి, రాజు గుండాల, రాధాకృష్ణ మూల్పూరి, నాయుడమ్మ యలవర్తి, చలం పావులూరి, మోహన్ మల్ల ఈ వేడుకల విజయ వంతానికి సహకరించారు.

# న్యూయార్క్‌లో తానా సీపీఆర్, ఏఈడీ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్

తానా న్యూయార్క్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన న్యూయార్క్‌లోని అసమై హిందూ టెంపుల్‌లో నిర్వహించిన సీపీఆర్ (CPR), ఏఈడీ (AED) సర్టిఫికేషన్ శిక్షణా కార్యక్రమం అత్యంత ఘనంగా విజయవంతంగా ముగిసింది. సమాజంలో అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రాణాలను కాపాడే నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ శిబిరంలో 30మందికి శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (AHA) వారి రెండేళ్ల సర్టిఫికేషన్ అందజేశారు.

ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు నరేన్ కొడాలి నాయకత్వంలో, తానా హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ మాధురి యెలూరి పర్యవేక్షణలో, తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి సహాయ సహకారాలతో జరిగింది. తానా న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమన్వయం చేశారు.

కార్యక్రమ నిర్వహణలో కోఆర్డినేటర్లుగా ప్రసాద్ కోయి, సుచరిత అనంతనేని, రజిత కల్లూరి, జితేంద్ర యార్లగడ్డ, దిలీప్ ముసునూరు, శ్రీనివాస్ నాదెళ్ల కీలకపాత్ర పోషించారు. తానా న్యూయార్క్ టీమ్ సభ్యులుగా రాజేశ్ కడియాల, కలీమ్ మహమ్మద్, ప్రదీప్ అరవేటి తమ సేవలను అందించారు. యువ వాలంటీర్లు ఆశ్రిత కోయి, శరణ్ సాయి భర్తవరపు, గీతిక చల్లా, విష్ణుసాయి ఆశ్రిత్ రాచకుంట, సుధీక్ష ముసునూరు, సుహాస్ ముసునూరు, సమన్విత మిన్నెకంటిల సేవలను టీమ్ అభినందించింది.

ఈ శిబిరానికి Xavier University School of Medicine ముఖ్య సహకారం అందించింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రతినిధులైన TLCA అధ్యక్షులు సుమంత్ రామసెట్టి, NYTTA అధ్యక్షులు రవీంద్ర కోడెల పాల్గొని తానా చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. ‘సమాజసేవే లక్ష్యం’ అనే నినాదంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాస్ భర్తవరపు ఈ సందర్భంగా వెల్లడించారు.














# తానా ఆధ్వర్యంలో 'AI-Powered Python' వర్క్‌షాప్ ప్రారంభం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు Sapthora సంయుక్తంగా నిర్వహిస్తున్న AI-Powered Python-8 సెషన్ల ఇంటెన్సివ్ వర్క్‌షాప్ విజయవంతంగా ప్రారంభమైంది. యువతకు భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వర్చువల్‌గా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 10 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ వర్క్‌షాప్, Python ప్రోగ్రామింగ్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) పునాది అంశాలను సులభంగా, ప్రాక్టికల్ విధానంలో నేర్చేలా రూపకల్పన చేయబడింది.


కార్యక్రమాన్ని తానా కోశాధికారి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజా కాసుకుర్తి ప్రారంభించారు. ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు.


ఆయన మాట్లాడుతూ, "ఈ రోజు మనం కేవలం కోడింగ్ క్లాస్‌ను ప్రారంభించడం కాదు భవిష్యత్తుకు తలుపులు తెరుస్తున్నాం. టెక్నాలజీ ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తోంది. ఈ విప్లవానికి కేంద్ర బిందువు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు Python ప్రోగ్రామింగ్," అన్నారు.


ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు Python పునాది అంశాలు నేర్చుకోవడంతోపాటు, AI కాన్సెప్ట్స్‌పై అవగాహన పొందుతూ, తమ స్వంత ప్రాజెక్టులను రూపొందించే ధైర్యాన్ని సంపాదిస్తారని ఆయన తెలిపారు.


విద్యార్థులు ప్రశ్నలు అడిగి, ఆసక్తిగా నేర్చుకుంటూ, సృజనాత్మకంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు.

తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు కూడా కార్యక్రమంలో పాల్గొని తమ సందేశాన్ని అందించారు. యువత చిన్న వయసులోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో






ముఖ్యమని వారు పేర్కొన్నారు. ప్రోగ్రామింగ్ మరియు AI వంటి నైపుణ్యాలు విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యం, విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యా, ఉద్యోగ రంగాలలో ముందంజలో నిలవడానికి ఇటు వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఉత్సాహభరితమైన మొదటి సెషన్

మొదటిరోజు నుంచే విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం కనిపించింది. లైవ్ కోడింగ్ డెమోస్, క్విజ్‌లు, ఇంటరాక్టివ్ చర్చలు, ప్రాథమిక కాన్సెప్ట్స్ (Variables, Data Types, Python Syntax) పై వివరణలు కార్యక్రమాన్ని మరింత ఆసక్తికరంగా మార్చాయి. విద్యార్థులు చాట్ ద్వారా ప్రశ్నలు అడిగి, పోల్స్‌లో పాల్గొని, ఉత్సాహంగా స్పందించారు.

## యువత భవిష్యత్తుకు పెట్టుబడి

యువత శక్తిని అభివృద్ధి చేయడం తానా యొక్క ప్రధాన లక్ష్యం. విద్య, సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనిటీ సేవల ద్వారా సమాజానికి విలువను అందించడంలో తానా ఎల్లప్పుడూ ముందుంటోంది. ప్రారంభ కార్యక్రమంలో చెప్పినట్లుగా: 'భవిష్యత్తును ఊహించాలంటే, దాన్ని కోడ్ చేయాలి.'

ఈ కార్యక్రమం యువతలో సాంకేతిక అవగాహనను పెంపొందిస్తూ, వారి భవిష్యత్ విజయాలకు బాటలు వేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

Sapthora
Learning Your Way!

# AI-POWERED PYTHON

## 8-Session Intensive Workshop

**COURSE FEE $40**



Ready to dive into the world's most popular programming language?
Join our hands-on weekend workshop designed to take you from basics to building your own projects.

SCAN QR CODE FOR REGISTER

**Age :** 10yrs & above
**Date :** 7th Feb to 1st Mar 2026
**Duration :** 8 Sessions (2 sessions on the weekends)
**Time :** 3:30 to 4:30 PM EST

The best way to predict the future is to CODE IT.

**Registration : https://www.sapthora.com/tana**

| | | |
|---|---|---|
| **Dr. NAREN KODALI**<br>President | **LAVU SRINIVAS**<br>EVP | **RAJA KASUKURTHI**<br>Treasurer |
| **SAI BOLLINENI**<br>Community Service Coordinator | **VENKATA RAO ADUSUMILLI**<br>Education Coordinator | **SUDHEER NAREPALUPU**<br>NJ Regional Coordinator |

Reserve Your Spot Today! / www.sapthora.com/tana / (984) 664-1419

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# TANA Mid Atlantic

# CHESS TOURNAMENT



**Grand Sponsor**

GLENMOORE
FAMILY DENTISTRY

**Gold Sponsor**

EXPERIOR
FINANCIAL GROUP INC
Raja Gandhe | Executive Director | 732 372 3603

**ENTRY FEE $20**

**Date : 2/22/2026**
**Time : 12:30PM to 6PM**

**Location :**
**Best Brains Middletown**
**105 Sleepy Hollow Dr.,**
**Suite D,Middletown, DE 19709**

**Rating Three Sections**
**U500 / U900 / Open**

**Un-Rated Two Sections**
**K-8 | 9-12 (with Adults)**

**5 ROUNDS SWISS SYSTEM G25 D5 - EACH SECTION 3 PRIZES**

**Dr. NAREN KODALI**
President

**RAVI POTLURI**
TANA Board of Director

**PHANI KANTHETI**
(Mid Atlantic Regional Representative)
(610) 620-4135

**VENKAT SINGU**
TANA Benefits Coordinator

**NAYUDAMMA YALAVARTHI**
Event Coordinator
(617) 510 - 2799

**JOSHUA ANDERSON**
Tournament Director (TD)

**SIVA LONGA PRASAD CHAVA**
TANA Sports Coordinator

# తానా న్యూజెర్సీ ఆధ్వర్యంలో ఆహార పంపిణీ

## *300 కుటుంబాలకు సహాయం*

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమాజ సేవా ఆహార దాన కార్యక్రమం ఘనంగా విజయవంతమైంది. సమాజ సేవ, సామాజిక బాధ్యత పట్ల తానా యొక్క దీర్ఘకాలిక నిబద్ధతకు ఈ కార్యక్రమం మరో ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 1,800 పౌండ్ల ఆహారం సేకరించి, న్యూజెర్సీ కమ్యూనిటీ ఫుడ్ బ్యాంక్ ద్వారా దాదాపు 300 కుటుంబాలకు అందజేయబడింది.




సేకరించిన ఆహారాన్ని ఎడిసన్, న్యూజెర్సీలోని Hands of Hope కేంద్రానికి తరలించి, అక్కడ వాలంటీర్లు కలిసి ఆహార పదార్థాలను వర్గీకరించి, ప్యాకింగ్ చేసి పంపిణీకి సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సౌత్ బ్రన్స్విక్‌లోని ఈస్ట్ మీడో ఎస్టేట్స్‌తోపాటు ప్రాంతంలోని పలువురు దాతలు ఉదారంగా సహకరించారు.

ఈ కార్యక్రమంలో చిన్నారుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వంశీ చంద్ర నరేపలుపు, అనిత్ రాంపురం, వర్షాచంద్ర నరేపలుపు, నిత్య






చెరుకురి, ఆరాధ్య చెరుకురి ఆహార సేకరణ మరియు ఏర్పాటు పనుల్లో చురుకుగా పాల్గొని, యువతలో సేవాభావాన్ని పెంపొందించాలనే తానా లక్ష్యాన్ని ప్రతిబింబించారు.

ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో సుధీర్ జి. రాంపురం, సుందర్ బి. గోపీనాథ్, ప్రవీణ్ కల్వకొల్లు, దశరథ తలపనేని వంటి తానా వాలంటీర్లు ఎంతో శ్రమించి తమ సేవలను అందించారు.

తానా నాయకత్వ సభ్యులు కూడా ఈ కార్య క్రమానికి తమ మార్గనిర్దేశం, సహకారం అందించారు. తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి, న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్‌చంద్ర నరేపలుపు, ఫౌండేషన్ ట్రెజరర్ శ్రీనివాస్ ఒరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేకా, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి ఈ కార్యక్రమంలో పాల్గొని తానా సమాజ సేవా సంకల్పాన్ని మరింత బలపరిచారు.





ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు అభినందనలు తెలియజేస్తూ, న్యూజెర్సీ బృందం చేసిన సేవలను ప్రశంసించారు. అలాగే Hands of Hope నిర్వాహకులు చార్లీ, రాజ్, కుష్ కూడా అవసరంలో ఉన్నవారికి సహాయం చేసినందుకు తానా మరియు వాలంటీర్ల కృషిని అభినందించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కేవలం ఆహారం అందించడం మాత్రమే కాకుండా, కరుణ, ఐక్యత













మరియు సేవాభావంతో సమాజాన్ని ఒకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహించామని తెలిపారు. న్యూజెర్సీ కమ్యూనిటీ ఫుడ్ బ్యాంక్‌తో భాగస్వామ్యం ద్వారా ఈ ఆహారం రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసరంగా అవసరమైన కుటుంబాలకు చేరేలా చేయగలిగామని పేర్కొన్నారు.

ఈ విజయవంతమైన ఆహార దాన కార్యక్రమం ద్వారా తానా న్యూజెర్సీ మరోసారి వాలంటీర్ల సేవా భావం, యువత భాగస్వామ్యం, సమాజ సహకారం ఎంత ప్రభావవంతమో నిరూపించింది, సాంస్కృతిక కార్యక్రమాలకు మించిన సామాజికసేవలలో తానా తన సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. ❀



ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA Ohio
VOLLEYBALL
TOURNAMENT
Date : Jan 25 2026
Time : 7:00 AM
Address : Field House 1400 Polaris Pkwy, Columbus, OH 43240
REGISTRATION FEE $150
Registration: https://tinyurl.com/TANAOHVolleyBall2025
SCAN FOR REGISTRATION
Dr. NAREN KODALI
President
SRINIVAS LAVU
EVP
PRADEEP CHANDANAM
(614) 441-1263
RR Ohio Valley
SIVA CHAVA
(240) 821-4255
Sports Coordinator
SRINIVAS SANGA
(614) 893-3810
Ex-RR Ohio valley

నివాళి...

❖ దేశరాజు



# మరో వేలూరి ఎప్పుడొస్తారో!

***ప్రవాసాంధ్ర సాహిత్య దిగ్గజం, ఈమాట పత్రిక విశ్రాంత సంపాదకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన డా. వేలూరి వేంకటేశ్వర రావుగారు ఫిబ్రవరి 7, 2026 ఉదయం ఈలోకం విడిచి వెళ్లారు. అమెరికాలోని ఫీనిక్స్ నగరంలో విశ్రాంత జీవితం గడుపుతూ, తన చివరి శ్వాస వరకు తెలుగు సాహిత్యం గురించే ఆలోచించిన వేలూరిగారికి ఇవే మా నివాళులు.***


***ఏలూరులో చిన్నతనంలో నక్షత్రాలు, చందమామ గురించి రాసిన చిన్న పద్యం నుండి, థియోసాఫికల్ సొసైటీ స్కూలు మ్యాగజైన్ కోసం రాసిన వ్యాసాల నుండి, తెలుగు సాహిత్యరంగంలో నిశిత విమర్శకునిగా, కథారచయితగా, అనువాదకునిగా తనదైన ముద్రవేసుకొన్న ఆయన సాహితీ ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. 20వ శతాబ్దపు సాహిత్య ఉద్దండులెందరితోనో ఆయనకు ఉన్న వ్యక్తిగత పరిచయం, వెల్చేరు నారాయణరావు గారి వంటివారి స్నేహం, సాహచర్యం ఆయనలోని విమర్శకుడిని, రచయితను మరింతగా సానబెట్టాయి.***


సుదీర్ఘమైన లక్ష్యాలను పెట్టుకుని నిశితమైన అధ్యయనం, నిర్ద్వంద్వ విమర్శతో ఫలితాలపై నిర్దిష్టమైన స్పష్టత కలిగి నిరంతరం శ్రమించే అలనాటి తరానికి చెందినవారిలో శిఖర సమానులు వేలూరి వేంకటేశ్వర రావు వెళ్లిపోవడం తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా అమెరికా సాహితీ ప్రపంచంలో పెద్ద ఖాళీని సృష్టించింది. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలతో పాటు చిత్రకళ, ఫొటోగ్రఫీపై లోతైన అవగాహన వున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. చేతిరాతతో పత్రికను నడపడం దగ్గర మొదలుపెట్టి డిజిటల్ పత్రిక సంపాదకుడుగా వ్యవహరించడం వరకూ సాగిన ఆయన ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం.

1938లో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని చింతలపూడిలో జన్మించిన వేలూరి చాలామంది రచయితల్లాగే అచ్చులో పేరు చూసుకోవాలనే ఆసక్తితో ప్రస్థానం ప్రారంభించారు. చిన్నతనంలోనే ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక దినపత్రికలు చదివే అలవాటు ఇంట్లో వుండటం వలన అధ్యయనం అలవడింది. దాంతో లైబ్రరీ నుండి పుస్తకాలు తెచ్చుకుని చదువుతూ, హైస్కూలు రోజుల్లోనే కథలు రాయడం ప్రారంభించి, కాలేజీకొచ్చేసరికి రొమాంటిక్ కథలు కూడా రాసేశారు. ఇప్పటిలా కేవలం ర్యాంకుల కోసమే చదవు కానం దున, విద్యార్థులను ప్రోత్సహించడానికి విద్యాసంస్థలు ప్రతి యేటా ఒకటో రెండో మేగజైన్లు ప్రచురించేవి.


వాటిల్లో వేలూరి రచనలు అచ్చయ్యేవి. ఉత్సాహం ఉరకలు వేసే ఇరవై ఏళ్ల వయసులో పత్రిక నడపడానికి సిద్ధమయ్యారు. మిత్రుడు వడ్లపట్ల దయానందం ఎడిటర్‌గా 'ఏలూరు వీక్లీ' పేరుతో వచ్చిన పత్రికలో స్థానిక రాజకీయనేతలందరినీ ఏకిపారేసేవారు. అది మూతపడటం, పీజీ చేయడానికి ఆంధ్ర యూనివర్శిటీకి వెళ్లడంతో ఆయనలోని సాహిత్యాభిలాష కొత్త పుంతలు తొక్కింది.

'నీ స్నేహితులెవరో చెప్పు, నువ్వు ఎలాంటి వాడివో చెప్తా,' అనే నానుడి తెల్సిందేకదా! మరి వేలూరి స్నేహితులు ఎవరో తెలుసా? శ్రీశ్రీ, తిలక్, బంగోరే, చేకూరి రామారావు, బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు, అబ్బూరి రామకృష్ణారావు, రావిశాస్త్రి. తిలక్‌తో ఎంత సాన్నిహిత్యమంటే, ఏలూరు క్లబ్‌కి వచ్చే ఆయనతో పేకాట మాన్పించేటంత. ఇక ప్రముఖ సాహితీవేత్త వేల్చేరు నారాయణరావుతో తొలినాళ్ల నుండీ స్నేహం కొనసాగింది. ఏలూరులోని పవర్‌పేటలో ఇద్దరి ఇళ్లూ దగ్గరదగ్గరే వుండేవి. వేల్చేరు మదిలోని 'కావ్య దహనోత్సవం'కు వేలూరి రూపం ఇచ్చారు. తొలిసారిగా 1958లో ఏలూరులోని వై.ఎం.హెచ్.ఏ. హాల్లో ప్రదర్శించారు. మరో రెండేళ్లకు మెరుగుపరిచి ఆంధ్ర యూనివర్శిటీలో ప్రదర్శించారు. అది విజయవంతం అయ్యింది. ఆ కార్యక్రమానికి గోరా, తిలక్, శ్రీదేవి, లత హాజరయ్యారు. శ్రీశ్రీ 'విష్ ద క్రిమేషన్ సక్సెస్' అని టెలిగ్రామ్ ఇచ్చారు. 'డిలాన్ థామస్‌లాంటి కవిత్వం ఇక్కడ కూడా రావల్సి వుంద'ని తిలక్ ప్రోత్సహిస్తే, శాంతినికేతన్‌లో చదువుకున్న సూర్యనారాయణ రాజు అనే స్నేహితుడు పాశ్చాత్య సాహిత్య పుస్తకాలు అందించి కొత్త ఆలోచనలకు దారులు తీసారు. బెకెట్, కామూ, సార్త్రే, హెమింగ్వే పుస్తకాలతోపాటు, అశ్లీలత ఎక్కువగా వుందని అప్పట్లో నిషేధానికి గురైన 'లేడీ చాటర్లెస్ లవర్'ను కూడా ఆ స్నేహితుడి వల్లే చదవగలిగారు. వీటి ప్రేరణతో ఇంగ్లీషులో కవితలు రాసి 'కారవాన్', 'సెంచరీ' పత్రికల్లో ప్రకటించారు. ఆ ఊపులోనే జీన్ పాల్ సార్త్రే, ఆల్డస్ హెక్సీలకు వేలూరి





చుట్టారు. కేవలం నాస్టాల్జియా సరిపోదని, అనుభవాలను అక్షరీకరించి, ఆలోచనలను వెలుగులోకి తీసుకురావాలని ఉద్బోధించారు.

కటక్‌లో పరిచయమైన మిత్రుడు, అద్భుతమైన ఒరియా కవి సౌభాగ్యకుమార్ మిశ్రా కవితలను వెనిగళ్ల బాలకృష్ణ సహాయంతో 'ద్వాసుపర్ణా', 'అవ్యయ' పేరిట తెలుగులోకి అనువదించారు. వీటిల్లోని ప్రతి కవితా తెలుగు కవితంత స్వచ్ఛంగా వుండటం ఈ అనువాదం ప్రత్యేకత. ఫొటోగ్రఫీలో కూడా అభినివేశం వున్న వేలూరి ఆయన తీసిన ఫొటోనే 'అవ్యయ'కు కవర్ పేజీగా అలంకరించారు. 'ఆ నేల ఆ నీరు ఆ గాలి' పేరిట కథాసంపుటి కూడా వెలువరించారు. దీనికి ఎస్వీ రామారావు ప్రఖ్యాత చిత్రాన్ని కవర్ పేజీగా వినియోగించారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, పికాసో చిత్రాలను మాత్రమే వుంచే లండన్ మ్యూజియం గదిలో దీన్ని కూడా ఉంచారు. ఇక వేలూరి 'వార్ధక్యం' కథ ముసలితనపు సమస్యలను ఏకరవుపెడితే, 'గోమెజ్ ఎప్పుడొస్తాడో' కథ మనుషుల్లోని వైరుధ్యాలను వినూత్నంగా ఆవిష్కరిస్తుంది. హాస్యం, వ్యంగ్యం కలగలిసిన శైలితో సాగే ఆయన కథలు పాఠకులకు హాస్యంతో చక్కిలిగింతలే కాదు, వ్యంగ్యంతో చురకలు కూడా పెడతాయి. గాంధీని అమితంగా ఇష్టపడే ఆయన, గాంధీ సమగ్ర సాహిత్యం వంద సంపుటాలను అమెరికా తెప్పించుకుని చదివారు. అంతేకాదు, 'స్వర్గంలో స్ట్రిప్ టీజ్' అనే కథ చివరలో గాంధీని ప్రవేశపెట్టి వ్యంగ్య బాణాలు సంధించారు. ఇదంతా వేలూరి వంటి కొండను అద్దంలో చూపడమే. తెలుగు సాహిత్యాన్ని ఎల్లలు దాటించిన ఆయన 2026 ఫిబ్రవరి 7న ఆరిజోనాలోని ఫీనిక్స్ నగరంలోని తన ఇంట్లో తుదిశ్వాస విడిచారు. ఆయన తన చివరి కథలో, 'స్వర్గం భూమిపైనే ఉంది. ఆ స్వర్గాన్ని ధ్వంసం చెయ్యకండి అనే జనం నా గురించి ప్రార్థిస్తే సంతోషిస్తాను,' అన్నారు.

ఇటువంటి ఉద్ధండులు వెళ్లిపోయాక స్వర్గం ఇంకా ఇక్కడే ఎందుకు ఉంటుంది? 'ఫీనిక్స్'లా మళ్లీ వస్తే తప్ప.

ఉత్తరాలు కూడా రాశారు. పై చదువుల కోసం అమెరికా చేరుకున్నాక చికాగో తెలుగు సంఘంవారి 'తెలుగు వెలుగు' మాసపత్రికను చేతిరాతతో నడిపారు. జూలై 2004 నుంచి మే 2013 వరకూ 'ఈ మాట' ఆన్‌లైన్ మాసపత్రికకు సంపాదకులుగా వ్యవహరించి కొత్త ఒరవడి దిద్దారు. అయితే, ఇదంతా ఆయనేదో సుఖంగా, బ్రహ్మాండమైన ఉద్యోగం చేసుకుంటూ కాలక్షేపంగా చేయలేదు. తన భుక్తికోసం ఫెలోషిప్‌లు వాడుకుంటూ, ఏవేవో కోర్సులు చేస్తూ, ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ల వారికి సహాయం చేస్తూనే ఇవన్నీ నెత్తికెత్తుకున్నారు. అంతేకాదు, మహాకవి శ్రీశ్రీ అమెరికా వచ్చినప్పుడు నిర్వాహకులు ఆయన ఒక్కడికే ఖర్చులు ఇస్తే; ఆయన శ్రీమతి ఖర్చులను ఇతర మిత్రులతో కలిసి వేలూరి సమకూర్చడం విశేషం.

కటక్‌లో ఫిజిక్స్ పాఠాలు చెప్పిన ఆయన చివరకు భౌతికశాస్త్ర పరిశోధకుడిగా చికాగో యూనివర్సిటీ నుంచి పదవీ విరమణ చేశారు. చిత్రకళలో వున్న లోతైన అభినివేశంతోనే సంజీవ్‌దేవ్ అంతటి వాడికి రంగులు గురించి తెలీదని వ్యాఖ్యానించ గలిగారు. ఎస్.వి.రామారావు చిత్రాల గురించి లోతైన విశ్లేషణ చేశారు. 'ఏమీ తూచకపోతే, కేవలం ఆయన చిత్రాలు చూస్తూనే గడిపేయొచ్చ'ని అంటారాయన. చుట్టూ వున్న ప్రవాసాంధ్రులను రచయితలుగా ప్రోత్సహించారు. 'తెలుగు డయాస్పొరా' కథకు శ్రీకారం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# TANA Mid Atlantic

# ఉగాది

## తెలుగు నూతన సంవత్సర వేడుకలు

**Date : March 28th, 2026**
**Time : 4 PM to 10 PM**

**SAVE THE DATE**

Venue : West Chester East High School
450 Ellis Ln, West Chester, PA 19380



**Anirudh Suswaram**
Indian Idol Finalist

Grand Sponsor

Telangana Spice Kitchen
EXTON || NORRISTOWN



International Women's Day
GIVE TO GAIN

Contact : Phani Kantheti
(610) 620 - 4135





* వేలూరి వెంకటేశ్వరరావు

# గోమేజ్ ఎప్పుడొస్తాడో!

ఇవాళ ఆదివారం.

గోమెజ్ ఇవాళా రాలేదు.

పోయిన శనివారమే రావాల్సినవాడు.



పదుహేను రోజులకోసారి, శనివారం పొద్దున్నే వచ్చి లాన్ చెయ్యమని ఎన్నిసార్లు చెప్పినా వాడికి అర్థం కాదు. ప్రతీసారీ 'యస్ యస్, సీ సీ,' అంటూ నవ్వుతూ తలకాయ ఊపుతాడు. అంతే. వాడికి తీరికైనప్పుడే వస్తాడు. వచ్చినప్పుడు ప్రతిసారీ శ్రద్ధగా గడ్డికోసి, ఇంటి ముందు, వెనకా పెరిగిన పొదలన్నింటినీ అందంగా కత్తిరిస్తాడు. అదేం ఖర్మమో మరి! ఎప్పుడూ మధ్యాన్నం ఒంటిగంటకి వస్తాడు. కనీసం రెండు గంటలు మండు టెండలో పనిచేస్తాడు. రోడ్డు మీద ఎవరిని చూసినా చెయ్యి ఊపుతూ నవ్వుతూనే ఉంటాడు. అందుకనే కాబోలు, వాడు రావలసిన రోజున టైముకి రాలేదని సుజాత ఎంత చిరాకుపడినా గోమెజ్ చేతే లాన్ పనులన్నీ దగ్గిర ఉండి చేయిస్తుంది. తను మంచినీళ్లు తాగుతూ వాడికి కోక్ బాటిల్ ఇస్తుంది.

గోమెజ్‌కి ఇంగ్లీషు రాదు, యస్ యస్, అనడం తప్ప! ఇంగ్లీషు నేర్చుకుందామన్న కుతూహలం కూడా ఉన్నట్టు కనిపించదు. సుజాతకి స్పానిష్ రాదు. నేర్చు కుందామని అనుకోవడమే కాని, పనికట్టుకొని ఈ వయస్సులో కొత్తభాష నేర్చుకోవడానికి కావలసిన ఓపికా లేదు. అయితేనేం, వాళ్లిద్దరూ చేతులతో సైగలు చేస్తూ సంభాషణ చెయ్యడం మూకీ సినిమాలని మరిపిస్తుంది. నిజం చెప్పొద్దూ! వీళ్ల ముందు మార్సెల్ మార్సో ఎందుకూ పనికిరాడనిపిస్తుంది. గుబురుగా పెరిగిన పొదలు ఎంత ఎత్తు ఉంచాలో, ఎంత కిందకి కత్తి రించాలో, ఏ పూలమొక్కలు ఎప్పుడు ఎక్కడ తిరిగి పాతాలో, ఈ వివరాలన్నీ సుజాత చేతులు తిప్పుకుంటూ సైగలు చేస్తూ చెప్పడం, వాడు యస్ యస్! అని తల కాయ ఊపడం చూడముచ్చటగా ఉంటుంది. ఈ రెండేళ్లన్నరలో వాడు సుజాతతో మాట్లాడుతూ నేర్చుకున్న తెలుగు మాటలు ముత్యంగా మూడు– ఆగు, ఇలారా, కాదు. సుజాత నానాయాతనా పడి వాడితో మాట్లాడుతూ నేర్చుకున్న స్పానిష్ మాటలు– అమీగో, సబాదో, దొమింగో.

రెండున్నర సంవత్సరాల పైనే అయ్యింది సుజాత, మోహన్‌లు ఆ వీధిలో ఒక పెద్ద పాత ఇల్లు కొనుక్కొని. ఇంటిముందు, వెనక ఖాళీస్థలం అర ఎకరంపైనే ఉంటుంది. ముందు పెద్ద లాను, రకరకాల పూల పొదలు. వెనక అటూ ఇటూ రెండు వీపింగ్ విల్లో చెట్లు ఉన్నాయి. వెనకాల సరిహద్దులో పెద్ద బర్మ్. దాని కింద ఆరడుగు లెత్తున హెడ్జింగ్ పొదలూ ఉన్నాయి. వాళ్లు కొత్త ఇంట్లోకి చేరిన రోజునే ఎదురింట్లోకి కేథరీన్, ఫ్రాంక్ కూడా వచ్చారు. ఇద్దరికీ సంసార బాధ్యతలు, ఇతర బాదరబందీలు ఏవీలేవు. దానికితోడు ఒకే వయసు వాళ్లవడంతో సుజాతకి, కేథరీన్‌కీ ఇట్టే స్నేహం కుదిరింది. రోజూ పొద్దున్నే లేచి సబ్ డివిజన్‌లో వీధు లన్నీ కొలుచుకుంటూ మెల్లిగా నడవడం, అమ్మకానికున్న ప్రతి ఇంటి మీదా కామెంట్లు చెయ్యడం, సాయంత్రం పూట ఎవరి డ్రైవ్‌వేలో వాళ్లు నిలబడి గంటల తరబడి పిచ్చాపాటీ చెయ్యడం అలవాటయ్యింది. సుజాత అమెరికా వచ్చి ముప్పై ఏళ్లయ్యింది. ఇన్ని ఏళ్లున్నా ఫలానా తెల్లవాళ్లు స్నేహితులు అని చెప్పుకోవటానికి ఎవరూ ఉన్నట్టులేదు. అలాగని నల్లవాళ్లూ కూడా లేరు. ఇంతకుముందు వాళ్లున్న ఇంటి సంగతి సరేసరి! తను పెరట్లోకి వెళ్లితే చాలు, తను చెయ్యి ఊపుతూ పలకరిద్దా మనుకున్నా ఆ వెనకింటి ఆవిడ హాయ్ అని కూడా అనేది కాదు! ఈ సబ్ డివిజన్‌లోకి రావడం, వచ్చిన రోజే కేథరీన్‌తో స్నేహం కుదరడం కలిసివచ్చింది.

ఒక శనివారం సాయంత్రం సుజాత, కేథరీన్ కబుర్లు చెప్పుకుంటూ ఉండగా ట్రక్ నిండా పైన్‌స్ట్రా బేళ్లు పెట్టుకొని ఒక పాతికేళ్ల కుర్రాడు వచ్చాడు. ఒక కట్ట పైన్ స్ట్రా చేత్తో పట్టుకొని, ఇంటిముందు చెట్ల కుదుళ్లకి స్ట్రా వేస్తానని సైగ చేస్తూ స్పానిష్‌లో వటవట వాగడం మొదలెట్టాడు. కేథరీన్ మాట్లాడద్దని తర్జని తన పెదాలపై పెట్టుకొని సైగ చేస్తూ, 'హౌ మచ్?' అని అడిగింది. వాడు మూడు వేళ్లు చూపించాడు. అంతే! కేథరీన్ ఇంటి ముందు, సుజాత ఇంటి ముందూ చెట్లకి, పొదలకీ ఓపిగ్గా కుదుళ్లు చేసి పైన్‌స్ట్రా వేశాడు. బహుశా ఒక్కొక్క ఇంటికి పాతికబేళ్లు పట్టి ఉంటాయి. అంటే డెబ్భై ఐదు డాలర్లు! ఏ హోమ్ డిపోలోనో పైన్ స్ట్రా కొంటే నూటపాతిక పైనే అవుతుంది. దానికి తోడు, అది తెచ్చి వేసినందుకు కూలి కనీసం మరో పాతిక డాలర్లు. చులాగ్గా ఒక్కొక్కళ్లకీ నూట యాభై డాలర్లు ఖర్చు.

సుజాత, కేథరీన్‌లిద్దరికీ కలిపి నూటయభై డాలర్లతో ఇంటి ముందు అన్ని చెట్లకీ, పొదలకీ పైన్ స్ట్రా చవగ్గా దొరికింది.

సుజాత, కేథరీన్ ఇద్దరూ ఒకేసారి వాడిని, 'గడ్డి కూడా కోస్తావా?' అని సైగ చేశారు, లాన్ చూపిస్తూ! వాడు యస్, యస్ అన్నాడు. కేథరీన్‌కి సుజాతకన్నా ఓ నాలుగు స్పానిష్ మాటలు ఎక్కువ వచ్చు. ఇంగ్లీషు, స్పానిష్ కలిపి మాట్లాడేస్తుంది. వాడిని, 'లాన్ మోవర్ ఉన్నదా?' అని అడిగింది, వచ్చీరాని స్పాంగ్లిష్లో! వాడు, 'సీ, సీ' అన్నాడు చిరునవ్వు నవ్వుతూ! లాన్ చెయ్యడానికి ఎంత కావాలి, అని కూడా అడగలేదు. అడగడం ఎల్లాగో తెలిస్తేగా! ఆరోజు నుంచీ సుజాతకీ, కేథరీన్‌కీ గోమెజ్ తోటమాలి. ఇద్దరూ కూడబలుక్కొని చెరో ముప్పై డాలర్లు ఇద్దామనుకున్నారు, అంతే.

ఆ నెల వర్షాలు బాగా పడ్డాయో ఏమో, రెండు వారాలు తిరక్కుండా ఇంటి ముందు గడ్డి కనీసం అరడుగు పైగా పెరిగింది. వెనక బర్మ్ మీద డాన్‌డెల్యాన్ కలుపుమొక్కలు పెరుగుతున్నాయి. గడ్డి కొసన సన్నగా మట్టిరంగు పూలు కూడా పూస్తున్నాయి.

వారం నుంచీ సుజాత గోమెజ్‌కి ప్రతిరోజూ టెలిఫోన్ చేస్తూనే ఉన్నది. గోమెజ్ దగ్గిర నుంచి సమాధానం లేదు.

అప్పటికి రెండు నెలల కిందట వీధి చివర కార్నర్‌లో ఉన్న పెద్ద ఇంట్లోకి కొత్తగా గుజరాతీవాళ్లు దిగారు, రెండు హోండాలు, ముగ్గురు పిల్లలతో సహా! ఈ ఇల్లు ఏడాది నుంచీ అమ్మకానికుంది. కార్నర్‌లో ఉన్న ఇళ్లు తొందరగా అమ్ముడుపోవు కాబోలు! కారణం, మిగితా ఇళ్లకన్నా ఖాళీస్థలం భారీగా ఉంటుంది. అందులోనూ, ఈ ఇల్లు కొండమీద ఉన్నట్టే ఉంటుంది. మూడు పక్కలా స్థలం కూడా సుజాత ఇంటికన్నా బాగా పెద్దది. రెండు లాట్లు కలిపి కట్టిన ఇల్లు. ఇల్లు ఫోర్‌క్లోజర్‌లోకి పోయింది కాబట్టి బాగా చవగ్గానే దొరికి ఉండాలి గుజరాతీ ఫేమిలీకి. వాళ్లు ఇంట్లోకి దిగిన రెండోరోజున సుజాత, కేథరీన్, ఇద్దరూ ఒక క్రోటన్ మొక్క తీసుకొని 'వెల్కమ్ టు నైబర్‌హుడ్' అని చెప్పటానికి వాళ్ల ఇంటికి వెళ్లారు. ఆవిడ ఇచ్చిన టీ తాగుతూ వచ్చీరాని హిందీలో వాళ్ల భోగట్టా కనుక్కుంది సుజాత. ఆవిడ పేరు మాలిని; ఆయన పేరు జాయ్. అతనికి ఏదో ట్రక్కింగు కంపెనీ ఉందిట. ఆవిడ పిల్లలని బళ్లో దింపిన తరువాత స్వామి నారాయణ్ గుడిలో వాలంటీర్ పనికి పోతుందిట. వాళ్ల గురించి ఇంత సొద ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, సుజాత రికమండేషన్‌తో, గోమెజ్ వాళ్లకి ఒకే ఒక్కసారి లాన్ కూడా చేశాడు, అందుకని!

సుజాత, గోమెజ్ జాడ గురించి కేథరీన్‌ని అడిగింది. ఆ సాయంత్రం మాలిని ఇంటి ముందు ఆగి ఆవిడని కూడా అడిగింది. ఆవిడ ఏదో గుజరాతీలోనో, హిందీలోనో గొణిగింది. సుజాతకి ఒక్క మాట కూడా అర్థంకాలేదు. కేథరీన్ కూడా రోజూ టెలిఫోన్ చేస్తూనే ఉన్నది. కాని, ఫలితం శూన్యం.

గోమెజ్ శనివారం, ఆదివారం మాత్రమే లాన్ పని చేస్తాడు. మిగిలిన ఐదు రోజులూ వందమైళ్ల దూరంగా ఏదో పూలమొక్కల కంపెనీలో పనిచేస్తాడు. వీడితో పాటు నలుగురు అమీగోలు రోజూ పొద్దున్నే ఆ కంపెనీకి వెళ్లి రాత్రి పదిగంటలదాకా తిరిగి రారని కేథరీన్ భోగట్టా. అందుకనే కాబోలు, ఎవరు ఎన్నిసార్లు ఫోను చేసినా సమాధానం ఇవ్వడు.

'కాస్త నమ్మకంగా, ఖచ్చితంగా రెండు వారాలకొకసారి వచ్చి లాన్ చేసేవాడిని, మరొకణ్ణి చూసుకోవాలి,' అని ఇద్దరూ అనుకుంటారు, గోమెజ్ రానప్పుడల్లా! గోమెజ్ రాగానే ఇద్దరూ ఆ విషయం మరిచిపోతారు! కారణం, వచ్చినప్పుడు లాన్ పని బాగా చేస్తాడు. పై పై పనులెన్ని చెయ్యమని చెప్పినా విసుక్కోడు; అందుకుగాను పైకం అడగడు; టిప్ ఎంత ఇస్తే అంతే తీసుకుంటాడు. నవ్వుతూ యస్ యస్ అంటాడు. అంతే!

గోమెజ్ వస్తాడని చూసిచూసి చివరకి విసుగెత్తి, సోమవారంనాడు పొద్దున్నే యెల్లో పేజీల్లో చూసి ఏదో సర్వీసు కంపెనీని పిలిచింది కేథరీన్. ఆ విషయం సుజాతకి చెప్పింది. ఆ కంపెనీ వాళ్లు యూనిఫారాలు వేసుకొని, పెద్ద ట్రక్‌లో వచ్చారు, మధ్యాన్నానికల్లా! మొత్తం ముగ్గురొచ్చారు. రెండు ఇళ్ల ముందూ వెనకా లానులు పరీక్షగా చూశారు. ఒకడు టేపుతో కొలతలు కూడా తీసుకున్నాడు. మొట్టమొదటిసారి గడ్డి కోసి

బుష్షులన్నీ కత్తిరించి పూలమొక్కలన్నింటికీ కుదుళ్లు తవ్వి శుభ్రం చెయ్యడానికి ఒక్కొక్కళ్లకీ నూటైయభై డాలర్లు అవుతుందని అంచనా ఇచ్చారు. వారానికొకసారి లాను పని చేయించుకుంటామని కాంట్రాక్ట్ రాస్తే, ప్రతివారం అరవై ఐదు డాలర్లకి లాన్ చేస్తామని, పూలపొదలు బుష్షులూ కత్తిరించడానికి వేరే నెలకి నలభై డాలర్లు అని చెప్పి రిబేట్ కాయితాలు, కాంట్రాక్ట్ కాయితాలూ అన్నీ కేథరీన్‌కి, సుజాతకీ ఇచ్చి రెండురోజుల్లో పిలిచి ఏ విషయం చెప్పండని వెళ్లిపోయారు. వీళ్లిద్దరికీ గుండె ఆగినంత పని అయ్యింది. 'ఇది నిలువుదోపిడీ,' అని సుజాత, 'హైవే రాబరీ,' అని కేథరీన్ ఒకేసారి అనేశారు. వస్తానని చెప్పి, మాట నిలబెట్టుకోకుండా మోసం చేసి ఎగగొట్టినందుకు, గోమెజ్‌ని నానా తిట్లూ తిట్టుకున్నారు: సుజాత తెలుగులోను, కేథరీన్ ఇంగ్లీష్‌లోనూ!


అయినా తప్పదు కదా!

ఈ దేశంలో, ఎవడి ఇల్లు వాడు లోపల ఎంత చెత్తగా పెట్టుకున్నా పరవాలేదు. శానిటరీ డంప్‌లా వున్నా నష్టంలేదు. 'నా ఇల్లు. నా సొంతం' అని దబాయించ వచ్చు. ఇండివిడ్యువల్ ఫ్రీడం! కానీ, ఏ ఇంటి ముందు, వెనకా ఖాళీస్థలంలో గడ్డి ముత్యంగా మూడంగుళాల కన్నా ఎత్తుగా పెంచకూడదు. ఏ ఇంటి ముందన్నా కాస్త గడ్డి గాదర దుబ్బుగా పెరిగితే, ఇంటి ధరలు అమాంతం పడిపోతాయని బెంబేలు పడిపోతారు, ఇక్కడి జనం! ఇరుగుపొరుగు వాళ్లు టౌన్‌హాలుకి పిలిచి రిపోర్ట్ చేస్తారు కూడాను! టౌన్‌హాల్‌వాళ్లే గనక మీ ఇంటి ముందు గడ్డి కోయిస్తే తడిసి మోపెడవుతుంది. అంతేకాదు; అది అప్రతిష్ట కూడాను! పెద్ద న్యూసెన్స్! అందుకైనా గడ్డి కోయించి తీరాలి.

ఆ రోజు బుధవారం.

పొద్దున్నే సబ్ డివిజన్‌లో నడుస్తూ, కేథరీనూ, సుజాతా ఇవాళ సర్వీసు కంపెనీని పిలుద్దామని ఒప్పందం చేసుకున్నారు. మిట్టమధ్యాహ్నం. జులై ఎండ మాడ్చేస్తూన్నది. కాసేపు కునుకు తీద్దామని సోఫాలో వాలింది, సుజాత.

అరగంట కూడా పట్టలేదు, ఉలిక్కిపడి లేచింది, బయట లాన్ మోవర్ చప్పుడుకి! తలుపు తీసి చూసింది. అదేమీ మామూలు లాన్ మోవర్ కాదు. చక్కగా సీటు మీద కూర్చొని గడ్డి చేసుకునే మోవర్. కావి రంగు హోండా రైడింగ్ మోవర్. వెనక పెద్ద గోనె సంచీ; పక్కన మరో మనిషి నిలబడటానికి చిన్న ఇనప మెట్టు కూడా ఉన్నట్టున్నది. గోమెజ్ బండి నడుపుతున్నాడు; పక్కనే మరో అమీగో హుషారుగా చేతులూపుతున్నాడు. సుజాతని చూడగానే గోమెజ్ ఎడమచెయ్యి ఊపుతూ హాయ్ అని సైగ చేసి మోవర్ ఆపాడు. వాడి స్నేహితుడిని గుమ్మం దగ్గరకి తీసుకొని వచ్చాడు. సుజాత సైగ చెయ్యకముందే, వాడికేసి చూపుడు వేలు చూపిస్తూ 'మార్సెలీనో' అని చెప్పాడు. చూస్తే వీడికి పదిహేను పదహారు ఏళ్లకన్నా ఎక్కువ వయస్సుండదు. మార్సెలీనోని 'ఇంగ్లీషు అర్థం అవుతుందా?' అని అడిగింది, సుజాత. వాడు వెంటనే 'లిటిల్... లిటిల్...' అని సమాధానం చెప్పాడు. వీడే నయం. ఆ గుజరాతీ ఆవిడయితే 'థోడా థోడా' అనేది. ఇంతలో ఎదురింటి కేథరీన్ కూడా బయటికొచ్చింది. చెప్పద్దూ! కేథరీన్‌కీ, సుజాతకీ మొహాలు విప్పారిపోయాయి.



గోమెజ్ మోవర్ ఎక్కి గడ్డి చెయ్యడం మొదలు పెట్టాడు; కేథరీను మార్సెలీనోతో మాట్లాడటం మొదలెట్టింది. రకరకాల ఆరాలు తీసింది. రైడింగ్ మోవర్, వాళ్లు పనిచేసే పూలకంపెనీ ఓనర్‌ది. రోజుకి ముప్ఫై డాలర్లకి అద్దెకి తీసుకున్నారట! ఒక్క రోజులో అధమ పక్షం అరడజను లానులు చెయ్యచ్చు. ఒక్క గంటలో రెండు లాన్లూ కత్తిరించేశారు. పాత తోపుడు బండి మోవర్ అయితే కనీసం రెండు గంటలు పట్టేది. మార్సెలీనో గడ్డి ప్లాస్టిక్ బస్తాల్లోకి పట్టి ట్రక్ వెనకాల పడేశాడు. డబ్బులిస్తూ కేథరీన్, 'ఇప్పుడు కచ్చితంగా రెండు వారాలకొకసారి రావాలి,' అని మార్సెలీనోతో చెప్పింది. వాడు, సీ సీ కి బదులు 'షూర్... షూర్...' అన్నాడు. సుజాత చెరొకడికీ లీటర్ కోకు సీసాలిచ్చింది. మంచి ఎండగా ఉన్నదేమో, మార్సిలీనో సీసా మొత్తం ఒక్క గుక్కలో ఖాళీ చేశాడు.

ఇప్పుడు గోమెజ్ తంచనుగానే వస్తున్నాడు. అనుకున్నట్టుగానే రెండు వారాలకొకసారి శనివారమో, వీలు కుదరకపోతే ఆదివారమో గోమెజ్, మార్సిలీనో, ఇద్దరూ కొత్త మోవర్ని టొయోటా ట్రక్కులో కెత్తుకొని వచ్చేవాళ్లు. ఒక గంటలో రెండు ఇళ్ల ముందూ వెనకా గడ్డి కత్తిరించేసి పోయేవాళ్లు. ఆరోజు ఇంట్లో ఎవరూ లేకపోతే, డబ్బులకోసం మార్సిలీనో సోమవారమో, మంగళవారమో సాయంత్రం బాగా చీకటి పడింతర్వాత వచ్చేవాడు.

ఆరోజు శనివారం.

సెప్టెంబర్ నెలాఖరయ్యింది. ఎండలు బాగా తగ్గాయి. బయట కాస్త చల్లబడుతూన్నది. తొందరగా చీకటి పడుతూన్నది కూడాను. సాయంత్రం గోమెజ్, మార్సిలీనో గుజరాతీ వాళ్ల ఇంటి ముందు గడ్డి చేస్తున్నారు. మార్సిలీనో మోవర్ తోలుతున్నాడు, గోమెజ్ మోవర్‌కి ఎడమ పక్కన మోవర్ని తప్పుకుంటున్నట్టుగా నటిస్తూ చకచక మోవర్ పక్కనే నడుస్తున్నాడు. మార్సిలీనో మోవర్ని ఎడమపక్కకి, కుడిపక్కకీ వెంట వెంటనే అదొక ఆటలా తిప్పటం మొదలెట్టాడు. గోమెజ్ మోవర్ని తప్పించుకోవటం; మార్సిలీనో గోమెజ్‌ని మోవర్‌తో తరమటం మొదలెట్టారు. కుర్రతనం చేష్టలు.

అప్పుడే సుజాత కారు ఎడమపక్కకి తిప్పుతూ కుడిచేతి వైపున ఉన్న మాలిని ఇంటికేసి చూసింది. గోమెజ్‌ని, మార్సిలీనోని చూసింది. ఒక్కక్షణం, అంతే! మోవర్ ఎత్తు నుంచి పల్లంలోకి వస్తోందో ఏమో, మార్సిలోనోకి బేలెన్స్ దొరకలేదు. మోవర్ ఎడమపక్కకి పల్టీ కొట్టింది. పక్కనే ఉన్న గోమెజ్ కుడికాలి మీద పడింది. గోమెజ్ కిందపడ్డాడు. మోవర్ స్టీరింగ్ వాడి తలకి కొట్టుకుంది. మార్సిలీనో కుడిపక్కకి దూకాడేమో, వాడు నిలబడే ఉన్నాడు. ఇదంతా ఒక్కక్షణంలో జరిగింది. గోమెజ్ మార్సిలీనోని ఏదో తిడుతూ ఏడుస్తున్నాడు. మార్సిలీనో అతికష్టం మీద మోవర్ని లేపి నిలబెట్టాడు. అదృష్టం బాగుండి, ఇంజన్ ఆగిపోయింది.

సుజాత కారు ఆపి గోమెజ్ దగ్గిరకి పరిగెత్తుకొని వచ్చింది. వాడు కుడికాలు మణిమ పట్టుకొని ఏడుస్తున్నాడు. మార్సిలీనో కళ్లనిండా నీళ్లు నిండాయి. గోమెజ్ తలకి దెబ్బ తగిలింది. నుదురు నుంచి రక్తం కూడా వస్తోంది. రక్తాన్ని ఎడంచేత్తో తుడుస్తూంటే సుజాత వాడిని వారించి, తన కారులోంచి టిష్యూ పేపర్ తెచ్చి తుడిచింది. రక్తం ఎక్కువగా లేదు కాని, నుదురు మీద పెద్ద బొప్పి బాగా కనిపిస్తోంది. కుడికాలు నేల మీద అదిమిపట్టి ఎడమచెయ్యి ఒత్తు పెట్టుకొని లేవడానికి ప్రయత్నిస్తున్నాడు. విపరీతమైన నెప్పి కాబోలు; లేవటం కష్టం అయ్యింది. మార్సిలీనో చెయ్యి ఊతగా పట్టుకొని అతికష్టం మీద లేచి నిలబడ్డాడు. సుజాత వాడిని తన కారులో కెక్కించింది, మార్సిలీనో సాయంతో. మార్సిలీనోని వెనక ట్రక్‌లో రమ్మంది. యస్ యస్ అన్నాడు మార్సిలీనో.

"హాస్పటల్ ఎమర్జెన్సీకి తీసికెళ్లాలి," అంది.

"హాస్పటల్? నో! నో హాస్పటల్ మామ్! నో! నో!" అంటున్నాడు గోమెజ్.

సుజాత వాడి మాట ఖాతరు చెయ్యలేదు. మెడికల్ సెంటర్ ఎమర్జెన్సీకి తీసికెళ్లింది. అరడజను కాగితాలిచ్చింది అక్కడి రిసెప్షనిస్ట్. వివరాలన్నీ పూర్తిచేసిన తరువాత డాక్టర్ చూస్తాడని చెప్పింది. మార్సిలీనో రావడంతో కాస్త ఇబ్బంది తప్పింది. పూర్తి పేరు, అడ్రెస్, వయస్సు, వగైరా వగైరా వాడే పూర్తిచేశాడు. ఈ తతంగం

అవుతున్నంత సేపూ, గోమెజ్ నో నో హాస్పటల్ అని అరుస్తూనే ఉన్నాడు. ఆ కాగితాలు రిసెప్షనిస్ట్ తీసుకుంటూ ఇన్స్యూరెన్స్ భోగట్టా అడిగింది. గోమెజ్‌కి ఇన్స్యూరెన్స్ లేదు. ఈలోగా మార్సిలీనో మాయమయ్యాడు. హాస్పటల్‌కి ఎవరో ఒకరు హామీ ఇవ్వాలని రిసెప్షనిస్ట్ చెప్పింది, ఆ కాగితాలని సుజాత ముందుకి నెడుతూ. సుజాత హామీపత్రం మీద సంతకం పెట్టింది, మోహన్‌తో చివాట్లు తినాలని అనుకుంటూ!

గోమెజ్‌ని డాక్టర్ ఒక ఐదు నిమిషాలు పరీక్ష చేసాడు. తలమీద బొప్పి చూసాడు. కాలు చివర పట్టుకొని గట్టిగా లాగాడు. గోమెజ్ బాధగా ఉన్నా అరవలేకపోయాడు. కాలికి ఎక్స్-రే తీయాలని చెప్పాడు. తలమీద దెబ్బ తగిలింది కాబట్టి గోమెజ్ సోమవారం వరకూ హాస్పటల్లో ఉండవలసి వస్తుందని చెప్పి ఏవో కాగితాలు పూర్తి చేసి, నెప్పికి మందు రాసి వెళ్లిపోయాడు. నర్స్ గోమెజ్‌ని కుర్చీలో కూర్చోబెట్టి వార్డ్‌లోకి తీసుకెళ్లింది. నర్స్‌తో పాటు సుజాత కూడా గోమెజ్ బెడ్ దాకా వెళ్లింది. ఎక్కడి నుంచి ఊడిపడ్డాడో మార్సిలీనో తన వెనకాలే వచ్చాడు.

మార్సిలీనోతో సుజాత చెప్పింది, "రేపు వచ్చి చూస్తానని గోమెజ్‌కి చెప్పు. రాత్రికి మందు వేసుకొని పడుకోమను. సరేనా?" మార్సిలీనో యస్ యస్ అని తలకాయ ఊపాడు. ఈలోగా సుజాత కేథరీన్‌ని పిలిచింది. అన్ని విషయాలూ పూసగుచ్చినట్టు చెప్పింది. గోమెజ్ విపరీతమైన నెప్పితో బాధపడుతూ కూడా, "మి పే, మి పే, మామ్... మి పే, యస్ యస్, మి పే," అని కలవరిస్తున్నట్టు చెపుతున్నాడు. వాడు ఏమంటున్నదీ సుజాతకి బోధపడలేదు. ఏమిటీ? అన్నట్టు మార్సిలీనో కేసి చూసింది. మార్సిలీనో చెప్పాడు హాస్పటల్ ఖర్చు తను ఇస్తానని అంటున్నాడు, అని.

ఆదివారం మూడు గంటలకి సుజాత, కేథరీన్ హాస్పటల్‌కి వచ్చారు. తిన్నగా గోమెజ్ గదికి వెళ్లారు. గోమెజ్ గదిలో లేడు. అక్కడ ఉన్న నర్స్ స్టేషన్ కెళ్లి గోమెజ్ గురించి అడిగింది. వాళ్లు తమకేమీ తెలియదని చెప్పారు. ముందు ఆఫీస్‌లో అడగమని సలహా ఇచ్చారు. పొద్దున్నే గోమెజ్ గదిలో నుంచి వెళ్లిపోయాడని చెప్పాడు, పక్కనున్న పేషెంట్. ముందు ఆఫీస్‌కెళ్లి అడిగింది కేథరీన్. గోమెజ్ రిలీజ్ చెయ్యకముందే ఎవరికీ చెప్పా చెయ్యకుండా పారిపోయాడని చెప్పింది. పోలీస్ రిపోర్ట్ ఇచ్చామని చెప్పింది కూడాను. కేథరీన్‌కి బోధపడింది; గోమెజ్ భయపడి పారిపోయాడని! 'పోలీస్ రిపోర్ట్ చెప్పకుండా హాస్పటల్ నుంచి పారిపోయినందుకు చేశారా? మరెందుకైనా రిపోర్ట్ చేశారా?' అని అడుగు దామనుకున్నది కానీ, ఏ కళలో ఉన్నదో ఆ ప్రశ్నలు మాత్రం అడగలేదు, కేథరీన్.

తిరిగి వస్తూ సుజాత గోమెజ్‌కి ఫోన్ చేసింది. సమధానం లేదు. గోమెజ్ పోలీసులకి భయపడి పారిపోయాడేమో అన్న అనుమానం ఇద్దరికీ వచ్చింది. అయినా ఇంటికొచ్చే వరకూ ఇద్దరూ ఆ విషయం ఎత్తలేదు. మర్నాడు సాయంత్రం, గోమెజ్ ఇచ్చిన ఎడ్రస్ పట్టుకొని ఇద్దరూ ఆ ఇంటికెళ్లారు. తలుపు కొట్టారు. ఇద్దరు లాటినో కుర్రాళ్లు తలుపు తీసారు. ఇద్దరూ టీనేజర్స్! గోమెజ్ గురించి, మార్సిలీనో గురించీ అడిగింది, కేథరీన్. వాళ్లు స్కూల్‌కెళ్లే పిల్లలు కాబోలు; ఇంగ్లీషులో అడిగితే, ఇంగ్లీషులోనే సమాధానం చెప్పారు; గోమెజ్, మార్సిలీనో ఇక్కడ లేరు, అని.

"గోమెజ్ ఎవరో మాకు తెలియదు," అన్నాడు ఒకడు. "ప్లీజ్! గో," అని తలుపు మూశాడు రెండోవాడు.

గోమెజ్, మార్సిలీనో ఇద్దరూ ఇల్లీగల్స్ అయి ఉండాలి, అని నచ్చచెప్పుకున్నారు, సుజాత, కేథరీన్. వచ్చే మే నెలదాకా గడ్డి చెయ్యవలసిన అవసరం అంతగా ఉండదుగా! అప్పుడెవరినో చూసుకోవచ్చులే అన్నది, కేథరీన్. గోమెజ్ తిరిగి వస్తాడని గట్టి నమ్మకం ఉన్నది, సుజాతకి. అలాగని కేథరీన్‌తో అనలేదు, నవ్వుతుందేమో నని!

ఆ రోజు సోమవారం.

డిసెంబర్‌లో హాస్పటల్ నుంచి వెయ్యి అరవై డాలర్లకి బిల్లు వచ్చింది. సుజాత గుండె గుభేలుమన్నది. కేథరీన్‌తో చెప్పింది.

"గోమెజ్‌కి జరిగిన యాక్సిడెంట్ ఆ కార్నర్ ఇంటి ముందే కదా?" అన్నది కేథరీన్.

"యస్."

"ఆ ఇంటి ఆవరణలోనే యాక్సిడెంట్ అయ్యిందా?"

"యస్," చెప్పింది సుజాత. "నేను గోమెజ్‌ని వాళ్ల లాన్‌లో నుంచే లేవదీసి నా కారులో హాస్పటల్‌కి తీసికెళ్లాను."

"మరయితే, ఈ మెడికల్ బిల్ వాళ్ల బాధ్యత కాదూ?"

"యస్."

"అయితే, వెళ్లి ఆవిడతో మాట్లాడు."

"నువ్వు కూడా వస్తావా?" అని అడిగింది, సుజాత.

"వత్తాసు కోసం వస్తాను, కానీ నేను యాక్సిడెంట్ చూడలేదుగా? అందుకని ఆవిడని నిలదీసి అడగలేను," అన్నది, కేథరీన్. నయమే! కనీసం వస్తానన్నది, రాను పో అనలేదు, అని సంతృప్తిపడింది సుజాత.

మర్నాడు సాయంత్రం ఇద్దరూ మాలిని ఇంటి కెళ్లారు. మాలిని గుడినించి తెచ్చిన ప్రసాదం పెట్టింది. మసాలా టీ ఇచ్చింది. సుజాత జరిగిన విషయం పూస గుచ్చినట్టు చెప్పింది.

"యాక్సిడెంట్ అయిన రోజునే నీకు చెప్పి ఉండాల్సింది. కానీ," వాక్యం పూర్తి కాకముందే మాలిని గబగబ హిందీ, ఇంగ్లీషు కలిపి మొదలెట్టింది.

"నేను గడ్డి చెయ్యమని అడగలేదే? అసలు ఆరోజు ఎందుకొచ్చాడు? అడగకండా పెట్టకండా మా లాన్ ఎందుకు చేశాడు? నేను వాడితో కచ్చితంగా చెప్పాను. నేను పిలిచినప్పుడే వచ్చి మా లాన్ చెయ్యాలీ అని!"

ఈవిడగారు తప్పుకొనిపోతున్నదని తెలిసిపోయింది. కేథరీన్, సుజాత తిరుగుముఖం పట్టారు మళ్లీ మాట్లాడకండా! ఇచ్చిన టీ అక్కడే వదిలిపెట్టి. బయటికి వస్తూ, "గోమెజ్‌ని పిలిచి మాలిని ఏ భాషలో చెప్పిందో?" అని నవ్వింది, సుజాత. కేథరీన్ వంతపాడింది.

ఒక వారంరోజులు పోయిన తరువాత, హాస్పటల్‌కి వెళ్లారు, కేథరీన్, సుజాతానూ! ఒక వంద డాలర్లు ఇచ్చి సరిపెట్టుకుందామని. హాస్పటల్ ఎడ్మినిస్ట్రేటర్‌తో అరగంట బేరం ఆడారు. మొత్తానికి బేరమాడి, మూడువందల అరవైకి ఒప్పించారు. "మీరు మంచి పనిచేసి ఆపదలో ఉన్న వాడికి సాయం చేశారు కాబట్టి బిల్లు తగ్గిస్తున్నాను," అని చెప్పి ఏదో నీతిబోధ చెయ్యడం మొదలెట్టాడు. వంద డాలర్లు కేథరీన్ ఇస్తానన్నది. సుజాత భాగం రెండువందల అరవై.

"చావు తప్పి కన్ను లొట్టపోయిందిరా భగవంతుడా!" అని పైకి అనేసింది సుజాత.

"వాట్! వాట్?" అంటూ గుడ్లు మిటకరిస్తున్న కేథరీన్ కేసి చూడకుండా.

"నౌవడేస్ బీయింగ్ ఎ గుడ్ సమారిటన్... ఈజ్ నాట్ గుడ్ ఎట్ ఆల్," అన్నది కేథరీన్. ఇద్దరూ పకపక నవ్వుకున్నారు.

"ఐ థింక్... వుయ్ ఓ మోర్ టు గోమెజ్ ఫర్ హిజ్ సర్వీసెస్..." అని సరిపెట్టుకుంది సుజాత.

ఇవాళ శనివారం.

ఏప్రిల్లో కూడా ఇంకా చలి చలిగానే ఉన్నది. సుజాత, మోహన్లు రెండు వారాలపాటు ఫ్లారిడాలో మకాం చేసి తిరిగొచ్చారు, నెలాఖరుకి.

సుజాత రెండు వారాల మెయిల్ చూస్తున్నది. చాలాభాగం జంక్ మెయిల్. తట్టెడు బిల్లులు. రాఫిల్లో ఐదు మిలియన్లు నెగ్గటానికి చదవాల్సిన ఉత్తరాలు ఐదు; మోహన్ పేరున మూడు, తన పేరున రెండు! అంతా కలిపి ఓ రెండు పౌండ్ల బరువుంటాయి. అన్నీ పక్కకు బొత్తిగా పెడుతుంటే కనిపించింది ఒకే ఒక్క మాసిపోయిన కవరు. ఈ ఉత్తరం చాంద్రాయణం చేసి వచ్చినట్టుంది. ఉత్తరం చింపి చూసింది. తెల్లకాయితం మడతలో నలిగిపోయిన ఐదు డాలర్ల బిల్లులు మూడో నాలుగో. పైనున్న బిల్లు వాటర్ మార్క్ మీద పొడి పొడి ఇంగ్లీషు అక్షరాలు.

"థాంక్స్ మామ్." ఎడ్రస్ లేదు; ఎల్ పాసో పోస్టు ముద్ర తప్ప. 'మి పే! మి పే!' అని హాస్పటల్‌లో కలవరిస్తున్న గోమెజ్ గుర్తుకొచ్చాడు.

సుజాత కళ్లనిండా నీళ్లు తిరిగాయి. ఒక్క చుక్క కూడా ఐదు డాలర్ల బిల్లుమీద పడలేదు.

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN



Aerospace



Automative



Medical




Industraial Automation

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com




మా పోయూళి జ్ఞాపకాలు

# పిఠాపురం సూర్యమహల్ సెంటరు



ద్రాక్షారామం దూళ్లసంతలో కొన్న సూడిగేదితో పాటు బరువుగా అడుగులేస్తా దాన్ని తోలుకుంటా మా వూరి వేపొస్తున్నాడా దెయ్యాల ధర్మారెడ్డి. రాజుగారి హాల్లోకి కొత్తగా వచ్చిన పెత్తందార్లు సినిమా గురించి తెగ చెప్పుకుంటాపోతున్నాడా ఎనౌన్స్‌మెంటు బండి కొండగాడు. స్టూడెంట్సు ఏఎస్సెమ్ కాలేజీలోకి నడిచీ, సైకిళ్లమీదా తెగెల్లిపోతుంటే ప్రిన్సిపాలు గణేశ్వర్రావుగారు మట్టుకు సూటేసుకుని వెళ్తన్నారా రిక్షాలో.


ంట్స్ మేనుఫేక్చరర్స్
సెంటు




పిచ్చి తాతారెడ్డి సైకిల్ షాపులో అద్దికి తీసుకున్న ఆ పొట్టి సైకిలెక్కి చాలా జోరుగా తొక్కుకుంటా వస్తున్న నేను, దారికి ఎడంపక్కనే కొత్తగా పెట్టిన మాచారం శ్రీహరిగారి పెట్రోలు బంకు దాటుతుండగా ముక్కుకేదో సువాసన తగలడంతో సడన్ బ్రేకేసి దిగిపోయేను.

ఎక్కడ్నించొస్తుందా ఆ సువాసన అని చూస్తే... నా పక్కనించే వెళ్తన్న ఆ ఇద్దరు ఆడాళ్ల బట్టల్లోంచని తేలింది.

పొట్టి సైకిలు నడిపించుకుంటా వాళ్లెనకాలే వెళ్తున్న నా ముక్కుకి ఆ వాసన తగుల్తానే వుంది. ఇంతకు ముందెప్పుడూ ఎరగని వాసన... అసలు పుట్టేకా నేనెరగని సువాసన.

అప్పట్నించి, ఆరాత్రి నిద్రపోయేదాకా ఆలోచిస్తానే వున్నానా సువాసన గురించి. కలత నిద్దట్లో కలలు. ఆటినిండా ఆ సువాసనలే.

*

తెల్లారేకా గబగబా తయారైపోయి సైకిలు మీద ఆ శ్రీహరిగారి పెట్రోలు బంకు దగ్గర కాపుగాసేను. పావు గంటైంది, అరగంటైంది, గంటైంది. నిన్నటి టైమైంది. చూస్తే... గులాబీరంగు ఆర్గండీ చీరలు కట్టుకునొస్తున్నా ఇద్దరు ఆడోళ్లూ నా పక్కనించే వెళ్తుంటే అదే సువాసన. గాలి ఎగబీల్చి వదుల్తున్నాను... ఎంత బావుందీ వాసన.

సన్నగా, పొడుగ్గా ఉన్న వాళ్ల చేతుల్లో వున్న పుస్తకాల్నిబట్టి ఇదే కాలేజీలో చదూకుంటున్నారని అర్థమైంది. దాంతో రోజూ ఇదే చోటుకొచ్చి కాపలా కాస్తున్న నన్ను చూసిన వాళ్లిద్దర్లో పెద్దామె విసురుగా నా దగ్గరకొచ్చి, "చూస్తే చిన్నకుర్రోళ్లాగున్నావు... రోజూ ఇక్కడ నిలబడి ఏంటిదీ?" అంటా కేకలేయటం మొదలెట్టింది.

మొత్తం భరించేకా చిట్టచివర్లో నోరు విప్పిన నేను, "రోజూ ఇక్కడ నిలబడుండి మీ బట్టల్లోంచొచ్చే ఆ సువాసన కోసం అక్కయ్యా..." అనేటప్పటికి నోరెళ్లబెట్టి నాళ్లిద్దరూ చాలా మంచి ఫ్రెండ్సయి పోయేరావేళ్టినించీ.

ఆ పెద్దామె విజయలక్ష్మి, పక్కనే వున్న ఆ చెల్లెలు శారద... రోజూ వాళ్లు బట్టలకి రాసుకునేది పిఠాపురంలో తయారయ్యే నూర్జహాన్ సెంటు.

*

డబ్బులు పోగేసుకుని తొందర్లోనే పిఠాపురమెళ్లి ఆ నూర్జహాన్ సెంటు సీసాకాయి కొని తెచ్చేసుకుందారను కుంటన్నానుగానీ ఎప్పటికప్పుడు ఏదో ఒక అడ్డు, ఏదో ఒక ఇబ్బంది.

ఆవేళ పొద్దుట మా ఇంటి ముందున్న ఎర్ర కంకర దారమ్మట నడుచుకుంటా వెళ్తున్న సత్తోరి సత్యనాణరెడ్డి రాసుకున్న అత్తరు వాసన ఆ దారంతా ఆవరించేయడంతో నూతి దగ్గర నీళ్లు తోడుకుంటున్న ఆడోళ్లంతా మాగొప్పగా మాటాడేసుకుంటున్నారా సువాసన గురించి.

వింటున్న నాకు ఆ నూర్జహాన్ సెంటు ముందు ఇదే మూలకీ పనికిరాదనిపించడమే గాకుండా ఆ ఆడోళ్ల మీద కోపం కూడా వచ్చేసింది.

*

ఆవేళ సాయంత్రమప్పుడు మా ఊరి లాకుల మధ్యన్న మొండిమీద కలతిరుగుతున్న నా ముక్కుకి సెంటు వాసన తగలడంతో తలెత్తి చూసేను.

దిగువలో వున్న కాకీవారి సావరం శివార్లో ఉండే యండమూరి క్రిష్ణవేణిగారు ఉప్పాడ కలనేత చీర కట్టుకెళ్లి పోతుంటే ఆవిడగారి దగ్గర్నించొస్తుందా వాసన.

బావుంది. కానీ, నేనంతగా ఇష్టపడ్తున్న నూర్జహాన్ సెంటు ముందెందుకూ పనికిరాదా క్రిష్ణవేణి రాసుకున్న అత్తరు వాసన.

*

ఆ మార్చినెల తర్వాత మెడ్రాసెళ్లిపోయిన నేను, నలుగురు కుర్రోళ్లతో కల్సి ఆ మద్రాస్ ట్రస్ట్పురం థర్డ్ క్రాస్ స్ట్రీట్లో వున్న సిరిసిరిమువ్వ సినిమా ఆఫీస్ వెనకాల ఔట్హౌస్లో ఉంటున్నాను.

మా రూమ్మేట్స్లో ఒకడైన రాజశేఖర్ సినిమాల్లో వేషాల కోసం ట్రై చేస్తున్నాడు. రాత్రుళ్లు నిద్రపోకండా సిగరెట్లు కాలుస్తా ఇంగ్లీష్ నవలలు చదూతున్నాడు.

ఆవేళ రాత్రి ఒంటిగంట దాటినా నిద్రపట్టక చాప మీద దొర్లుతున్న నాతో, "ఆర్కాట్ రోడ్లో ఇరానీ చాయ్ దొరికే హాలీవుడ్ హోటల్ కెళ్దామా?" అన్నాడు.

"సరే," అంటా లేచి బయల్దేరేను అతని వెనకాల.

ఆ వీధి చివర్లో వున్న కొడవటిగంటి కుటుంబరావు గారింటి కుడిపక్కకి తిరిగి కొంత దూరం నడిస్తే వచ్చే ఆ ఆర్కాట్ రోడ్ వేపెళ్తన్నాం.

కొంతదూరం వెళ్లేకా స్టోన్ వాష్ పేంటూ, టీషర్టూ వేసుకున్న ఒక ఆడమనిషి మమ్మల్ని క్రాస్ చేసుకుంటా వెళ్తుంటే ఏదో సెంట్ వాసన ఆ మనిషి దగ్గర్నించి.

అలా ఆ మనిషిని చూస్తా నావేపు తిరిగిన శేఖర్, "మౌంట్ రోడ్లో ఉన్న ఒక క్లబ్లో కేబరే డేన్సర్ తను. ఆ మనిషి రాసుకున్న ఆ సెంట్ పేరు ఇంటెన్స్ జాస్మిన్... బాగుంది కదా?" అన్నాడు.

"మా పిఠాపురం నూర్జహాన్ సెంటంత బాగోలేదు," అన్నాను.

"అంత బాగుంటుందా ఆ నూర్జహాన్ సెంటు?"

"చాలా... నాకు," అన్నాను.

ఇంకొంచెం ముందుకెళ్లేకా వచ్చిన ఆ హాలీవుడ్ హోటల్లోపలికెళ్లి టీ ఆర్డర్ చేసిన అర నిమిషం తర్వాత ఎవరో లోపలికి రావడంతో జనాల్లో సందడే సందడి. చూస్తే... రజనీకాంత్. అందరికేసీ నవ్వుతా చూస్తా మాపక్క నించెళ్తుంటే అతను స్ప్రే చేసుకున్న పెర్ఫ్యూమ్ వాసన నా ముక్కుకి తగిలింది.

టీ తాగి బయటికొస్తుంటే, "ఆ రజనీ రాసుకున్న పెర్ఫ్యూమ్ పేరు తెల్సా?" అన్నాడు శేఖర్.

"తెలీదు" అన్నాను.

"క్రోమ్ లెజెండ్... ఎలాగుందీ?... నూర్జహాన్ సెంటే బాగుందా?" అంటా సిగరెట్ వెలిగించుకున్న ఆ రాజశేఖర్, "రైటర్ పేట్రిక్ సుస్కింద్ రాసిన పెర్ఫ్యూమ్ అనే నవల చదివేను. అందులో హీరో లక్షణాలు కొన్ని నీకున్నాయి."

"ఏంటయ్యా?"

"పరిమళం అనేది ఎక్కడున్నా ఇట్టే పసిగట్టేసి అదెలాగుందో లెక్కలు గట్టేస్తావు."

"మీరు చెప్పిన నవలలో హీరో కూడా నాలాగేనా?"

"వాసన రెండు కిలోమీటర్ల దూరంలో వున్నా పసిగట్టేసి పరిగెడతాడాడు."

"ఔనా!!... మరదీ కేరెక్టరంటే... నేనతన్లా కాదు గదా?"

అలా ఆ పెర్ఫ్యూమ్ హీరో గురించి మాటాడు కుంటా ఆ ట్రస్ట్పురం వీధుల్లో కలతిరుగుతా వుంటే తెల్లారి పోయింది.

*

సినిమాల్లో పనిచేస్తానే కథలు రాసే ప్రయత్నాలు చేస్తున్న నేను, పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు ఎడిటర్గా చేస్తున్న ఆంధ్రజ్యోతికి, శీలంపోయింది వెతకండి అన్న పేరు పెట్టి, చెడిపోయిన ఒక అతి మంచోడి కథ రాసేకా, పనిమీద విజయవాడ వెళ్లినప్పుడు ఆ పత్రిక ఆఫీసుకెళ్తే, నవ్వుతా నన్ను పలకరించిన శర్మగారు, "కథేగాదు రాసిన కాయితాల్నిండా కూడా ఆ సెంటు వాసనే సుమా!" అంటా ఆశీర్వదించేటప్పటికి ఒకటే ఆనందం నాకు.

*

ఆళ్వార్‌పేట జంక్షన్లో బస్ దిగి, ఆనంద్ హోటల్ అవతల పేవ్‌మెంట్ మీంచి నడుచుకుంటా వెళ్తుంటే తెల్లటి చెవర్లెట్ కారులో కూర్చుని తెల్లటి పట్టుచీరలో అందంగా తయారై వెళ్తున్న వైజయంతిమాల కనిపించేటప్పటికి ఆవిడే రకం సెంటు రాసుకుందో?... అనిపించింది. అసలేం రాసుకోపోయినా మాగొప్పగా గుబాళించే అందం ఆ మధుమతిది. ఆవిడగారు ఆ కారడివిలో... ఆజారే పరదేశీ... అంటా పాడుతుంటే ఎన్ని రకాల పరిమళాలు పూచాయనీ ఆమెలోంచీ!!! చాలు చాలు ఇంకా ఎందుకా శరీరం మీద మళ్లీ పరిమళం పూత?

ఆలోచిస్తా నడుస్తున్న నేను సర్ సి.వి. రామన్ రోడ్ ఎడంపక్కకి తిరిగితే విక్టరీ మధుసూదనరావుగారిల్లు. ఇప్పుడు నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నది ఆయన దగ్గరే.

వేషాలకనీ, ఇంకా ప్రొడక్షనూ, డైరెక్షనూ డిపార్టు మెంట్లలో పనులకనీ వచ్చిన జనాలు పల్చగా నిల బడున్నారా ఇంటిముందు. ఇంకా మేడమీంచి దిగలేదు డైరెక్టర్‌గారు.

కీమంటా చప్పుడొస్తున్న ఆ ఇనపగేటు తోసుకుని లోపలి కెళ్లబోతుంటే జాయ్‌మంటా వచ్చాగింది లేత నీలం ఫియట్ కారు. అందులోంచి దిగిన కాంచనగారు రకరక మనే చెప్పుల చప్పుడుతో నన్ను క్రాస్ చేసుకుంటా లోపలి కెళ్తుంటే ఆమె స్ప్రే చేసుకున్న ఫారిన్ పెర్‌ఫ్యూమ్ వాసన ఆ ఏరియా అంతా పాకిపోతుంది.

ఆ వాసన పీలుస్తా ఆలోచిస్తుంటే మళ్లీ రకరకా చప్పుళ్లు. నా దగ్గరకొచ్చినా కాంచనగారు, "డైరెక్షన్ డిపార్ట్ మెంట్‌లో అప్రంటీస్‌గా చేరింది నువ్వేనా?" అన్నారు.

"ఔను మేడమ్."

"పాండీబజార్లో ఉన్న రాణీ బుక్ సెంటర్‌లోకెళ్లి ఆస్కార్ వైల్డ్ డోరియన్ గ్రే, మా బీడిక్ నవలలూ పట్రా బాబూ," అంటా డబ్బులిచ్చేరు.

"సరే మేడమ్‌గారూ," అంటా కదుల్తుంటే, "ఇదిగో అబ్బాయ్ బయటున్న నా కార్లో వెళ్లి తొరగా రా."

"అలాగేనండీ," అంటా ఆ నీలం ఫియెట్ కారెక్కేనో లేదో ఇప్పుడే ఆమెగారు దిగిన ఆ కారునిండా ఆ ఫారిన్



పెర్ఫ్యూమ్ వాసన. దీన్నీ నూర్జహాన్నీ పోల్చుకుంటా నా ఆలోచన్లు.

*

మన్యం నారాయణరావు హొటేల్నిండా జనాలే జనాలు, అద్దంకోరి కిళ్లీకొట్టు దగ్గరా, మీరాసాహెబ్ దర్గా దగ్గరా, దూలిపూడి సీతారావయ్య కిళ్లీకొట్టు దగ్గరా జన్మలో ఎప్పుడూ ఎరగనంతమంది జనం. వందలా... వేలా... పదివేలా... లక్షలా... అసలేంటా జనం?... తను పుట్టేకా అంతమంది జనాన్ని ఎప్పుడు చూసిందా యానాం రేవు???

కొత్త సినిమా ఎదురీత షూటింగ్ ఈ రేవులో మొదలవ్వబోతుంది. ఇప్పుడో ఇంకా స్పేపట్లోనో ఎన్టీవోడు దిగబోతున్నాడు. అందుకే ఈ జనాలు. అందుకే ఈ అరుపులు. అందుకే ఈ సందడి.

తెల్ల కారొకటి రేవులో ఆగుతుంటే మొదలైపోయిన అరుపులూ కేకలూ అలాగిలాలేవు.

నెమ్మదిగా ఆగిన కారు దగ్గరకి గబగబా పరుగెట్టుకుంటా వెళ్లినా కుర్రోడు డోరు తెరిచేటప్పటికి చాలా వయ్యారంగా దిగిన ఆ మనిషి ఎన్టీవోడు కాదు.

"వాణిశ్రీరా... వాణిశ్రీ... వాణిశ్రీరోయ్ వాణిశ్రీ."

చాలా నాజూగా దిగుతున్న నాణ్యమైన ఆ వాణిశ్రీ శరీరంలోంచొస్తున్న మాగొప్ప పరిమళాలని చాలా దగ్గర్లోనే ఉన్న నేను పీలుస్తున్నాను... అలా పీలుస్తా తల్చుకుంటున్నాను... ఆలోచించుకుంటా పోల్చుకుంటున్నాను.

*

అసిస్టెంట్ డైరెక్టర్‌గా నా మొదటి సినిమా ఎదురీత అయితే ఆఖరి సినిమా సీతాకోకచిలుక. తర్వాత మంచుపల్లకీ సినిమాతో డైరెక్టరయిన నేను ఆ నూర్జహాన్ సెంట్ తెప్పిద్దామనీ అలాకాదులే ఆ పిఠాపురం మనమే వెళదామనీ చాలాసార్లనుకున్నాను. వెళ్లలేకపోయేను. ఆ ఊరి మధ్యలోంచెళ్తా కూడా ఆ నూర్జహాన్ కంపెనీ ముందాగలేకపోయేను. ఇలా నాకేగాదు చాలామందికి చాలా విషయాల్లో జరుగుతుంటుంది.



కానీ,

నేను రాస్తున్న కథల్లోనూ తీస్తున్న సినిమాల్లోనూ నూర్జహాన్ సెంట్ టాపిక్ తీసుకొస్తానే ఉన్నాను.

*

చాలా ఏళ్లు గడిచిపోయినియ్యి. కుర్రతనం పోయిన నాకు చాలా ఏళ్లు వచ్చేసినియ్యి.

మొన్న మార్చిలో... అన్నవరం వెళ్తున్నప్పుడల్లా వింటా వస్తున్న ఆ శాంతి ఆశ్రమానికెళ్లేను.

అక్కడున్నాడు. ఆనాటి మిత్రుడు వీరెడ్డి.

అతనూ నేనూ, తెల్లవారుఝాములప్పుడు, ఇంకా పూర్తిగా పాడవ్వని ఆ శాంతి ఆశ్రమం చుట్టుపక్కల పల్లెటూళ్ల వీధుల్లో మోర్నింగ్ వాక్‌కెళ్లొస్తా చాలా విషయాల గురించి చర్చించుకుంటున్నాం.

ఆవేళ మా మాటల్లో... "ఈ మూల కొండల దిగువలో ఉంటున్న మాకు చిన్నచిన్న పన్లుబడితే పన్నెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కత్తిపూడి వెళ్తాం. కొంచెం పెద్ద పన్లైతే దూరంగా వున్న పిఠాపురం వెళతాం," అన్నాడు వీరెడ్డిగారు.

చాలా చరిత్రున్న ఆ పిఠాపురం గురించి చాలా మాటాడుకున్నాకా నూర్జహాన్ సెంట్ గురించి ఎత్తితే, "పరిమళ ద్రవ్యాలు నేను వాడన్లెండి... మీ మాటలు

జూస్తుంటే వాటిమీద మీకు చాలా మోజుందనుకుంటు న్నాను," అన్నాడు.

ఆ సెంటు మీద నా చిన్నప్పట్నించీ జరిగిన కథలు చెపితే, "ఔనా... వాళ్ల తాలూకు మనిషాకాయన ఇక్కడ ఉండాలండీ! ...అయినా ఆ పిఠాపురంలో నాకు తెల్సినోళ్లు బానే వున్నార్లే," అన్నాడోలేదో మర్నాడు సాయంత్రం కొంతమంది జనాలు దిగేరు నేనుంటున్న ఆ కాటేజ్‌లోకి. నన్ను వాళ్లకి పరిచయం చెయ్యబోయిన వీరెడ్డితో, "మాకీయన గురించి తెల్సు," అన్నాడొకాయన.

తలెత్తి అతన్ని జూస్తే... ఆ నూర్జహాన్ కంపెనీకి ఈ తరం యజమానంట.

ఆ సెంటు గురించి చిన్నప్పట్నించీ నా కథలు చెపితే, "కొన్ని నాకు తెల్సు..." అన్నాకా మాటలు మొదలై నియ్యి.

అలా కాసేపయ్యేకా, "మరైతే ఎప్పుడొస్తారూ మన ఇండస్ట్రీకి?" అన్నారు.

ఈ శాంతి ఆశ్రమంలో నా ప్రోగ్రాం చెప్పేను.

"చూస్తుంటే సడెన్‌గా మీ షెడ్యూలు మారి జంపై పోతారేమో అనిపిస్తుంది రేపొచ్చెయ్యగూడదూ," అన్నారు.

నేనూ వీరెడ్డిగారూ కలిసి మాటాడుకున్నాకా వాళ్లవేపు తిరిగి, "రేపు సాయంత్రం ఐదుగంటలకల్లా మీదగ్గరుంటాం," అన్నాను.

"ఆ టైముకి కాచుక్కూచుంటాం మీ కోసం," అనేసెల్లిపోయారాళ్లు.

*

ఏనాటి నూర్జహాను సెంటూ... అది తయారయ్యే చోటికి ఇన్నేళ్ల తర్వాతెళ్తున్నానా! అనుకుంటుండగా గొల్లప్రోలు ఎప్పుడో దాటేసిన మా కారు పిఠాపురం ఊళ్లోకొచ్చేసి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగుండా వున్న ఆ పింక్ కలర్ బిల్డింగ్ ముందాగింది.

"మీరు చెప్పిన నూర్జహాన్ సెంట్ల కంపెనీ ఇదే సారూ," అన్నాడా డ్రైవర్ సత్తిబాబు.

ఆ బిల్డింగ్‌నే చూస్తా ఇనపగేటు దాటి లోపలి కెళ్తుంటే ఎదురొచ్చిన దాని ఓనర్‌గారు, "రండ్రండి... మీరు రారనుకున్నాను," అన్నారు.

లోపలికొచ్చిన నేను నిలబడి నాలుగుపక్కలా చూస్తుంటే, "వర్క్‌షాపు, లేబ్ లోపలున్నాయి..." అంటా అంతా చూపించేకా... "ఎలాగుంది మా కంపెనీ?" అన్నారు.



"నేను ఊహించుకున్నట్టులేదు," అన్నాను.

వాడపల్లి పెంకుల్తో నేసిన మండువా లోగిలిలాంటి ఒక మేడ ఫొటో చూపించి, "మా కంపెనీ మొదటి బిల్డింగ్ ఇది," అన్నారు.

దాన్నే ఆత్రంగా చూసిన నేను, "ఇదీ నా ఊహల్లో వున్న మీ కంపెనీ," అన్నాను.

నవ్వేసినాయన, "ఆరోజుల్లో కోట గుమ్మం సెంటర్లో వుండేది," అన్నారు.

నూర్జహాన్ సెంట్ వాసన, నా జీవితంలో ఒకేసారి చూసి అలా ఇన్ ఫ్లుయెన్స్ అయిన సంగతి ఆయన్తో చెప్పి, అలా ఎందుకయ్యేనో చర్చిద్దాం అనుకునే

లోపల మా మధ్యలోకొచ్చేసిన వీరెడ్డిగారు, "నూర్జహాన్ అంటే ముస్లిమ్స్‌ది అనుకున్నాను," అన్నాడు.

"అంతా అదే అనుకుంటారు కానీ మేంకాదు. మా నాన్నగారి పేరు దేవరపల్లి సత్యనారాయణరావు. నా పేరు శ్రీనివాసరావు. 1944లో ఈ కంపెనీ పెట్టేరాయన."

రకరకాల బ్రాండ్ నేమ్స్ ఎక్కడికక్కడ పేర్చి వున్న ఆ సెంట్ సీసాల్ని వాటిని పేర్చే అట్టపెట్టెల్నీ చూస్తున్న వీరెడ్డికి తాళమేసున్న ఒక గది కనిపించడంతో, "అదేంటీ?" అన్నాడు.

"ల్యాబ్... సెంట్ ఫార్ములా తయారుచేసే ఆ ప్లేస్‌కి మా ఇంట్లోవాళ్లు తప్ప బయటివాళ్లని ఎలౌవ్ చెయ్యం."

"రామచంద్రపురంలో ఆర్టోస్ కూల్‌డ్రింక్ ఫార్ములా కూడా ఇంతే... బయటివాళ్లని లోపలోకి రానియ్యరు... సరే, ఈ సెంట్ తయారుచెయ్యాలన్న ఆలోచన మీ నాన్నగారికెలా వచ్చింది?" అడిగేడు వీరెడ్డిగారు.

"మంచి పెర్‌ఫ్యూమ్ తయారవ్వాలంటే అది చేసే వాడికి మంచి ముక్కు ఉండాలి," అనా శ్రీనివాసరావు గారంటుంటే పెర్‌ఫ్యూమ్ సినిమాలో హీరో గుర్తొచ్చేడు మళ్లీ.

"ఈ పిఠాపురంలో వుండే మనిషైన మీ నాన్నగారికి ఈ పెర్‌ఫ్యూమ్ తయారుచెయ్యాలన్న ఆలోచన ఎలా గొచ్చిందో చెప్పండి ముందు," మళ్లీ అడిగేడు వీరెడ్డిగారు.

"చిన్నప్పట్నించీ పరిమళ ద్రవ్యాల్ని బాగా ఇష్టపడే వారు మా ఫాదర్. మా ఇంట్లో ఉన్న ఒక సెంట్ బాటిల్ని బేంబూ బాటిల్ అని పిల్చేవాళ్లంట. దాని బిరడా మీద గుండుసూదితో గుచ్చి తీసి ఆ సూదికి అంటుకున్న సెంటుని చొక్కాకి రాసుకుని బయటికెళ్తే మా ఫాదర్‌కి సెపరేట్ రికగ్నైజేషన్ ఊళ్లో.

"ఇదే సెంటు మన పిఠాపురంలో మనం ఎందుకు తయారుచెయ్యకూడదు అన్న ఆలోచనొచ్చింది ఆయనకి. ఎంక్వైరీ చేస్తే బాంబే వెళ్లి కొన్నాళ్లు స్టడీ చేసి రావాలి. దానికి చాలా పెద్ద మొత్తంలో ఖర్చవుతుంది అని తేలింది. చాలా పంతం, పట్టుదల గలాయన, తన వాటాకొచ్చిన మూడెకరాలూ అమ్మేసి బాంబే వెళ్లి అనుకున్నది సాధించు కొస్తున్నప్పుడు దారిలో, ఫరీక్ అనే రాజస్థాన్‌కి సంబంధించిన పెర్‌ఫ్యూమ్ సప్లయర్ పరిచయమైతే ఆయన్ని కూడా వెంటబెట్టుకొచ్చేరు.

"వారంరోజులపాటు ఈ పిఠాపురంలో వున్న ఫరీక్, సెంట్స్ తయారుచెయ్యడంలో కొన్ని మెళుకువలు మా నాన్నగారికి నేర్పి వెళ్లిపోయేడు. మా ఇంట్లోనే కంపెనీ పెట్టి తయారుచెయ్యడం మొదలెట్టిన మా నాన్నగారు చాలా సక్సెస్‌ఫుల్‌గా మొదటి సెంట్ బాటిల్ బయటికి తెచ్చి దానికి పేరేం పెట్టాలా అని ఆలోచిస్తుంటే తనెక్కడో చదివింది గుర్తొచ్చింది."

"ఏంటీ?" అన్నాడు వీరెడ్డి.

"నూర్జహాన్ బేగం రకరకాల పెర్‌ఫ్యూమ్స్ వాడేదని... దాంతో ఆవిడ పేరే కంపెనీకి పెట్టేసేరు."

"ఔనా!!! చాలా బాగుందండీ," అన్నాడు వీరెడ్డి.

"మన ఆంధ్రాలోనేగాకుండా అటు తమిళనాడూ ఇటు ఒరిస్సా, ఇంకా చాలా రాష్ట్రాల్లో పాపులరైంది నూర్జహాన్ సెంట్."

"మీ సెంట్‌ని పిఠాపురం రాజావారు వాడేరా?"

"మా రాజా సూర్యారావు బహదూర్, వినోభాబావే, మైసూర్ మహారాజా ఫేమిలీ మొత్తం, రతన్ టాటా ఇలా చాలామంది పెద్దవాళ్లు వాడేరు."

"సినిమా వాళ్లు...?"

"జమున, హరనాథ్, రాజసులోచనా, డైరెక్టర్ సి.ఎస్. రావూ వీరంతా మా ఇంటికొచ్చేవారు... అలాంటి వాళ్లెవరొచ్చినా నూర్జహాన్ సెంట్స్ కిట్ వాళ్లకి బహుమతిగా ఇచ్చేవారు నాన్న."

"ఆయనెలా కాలం చేసేరు?"

"ఆపరేషన్ చేయడంలో డాక్టర్ నిర్లక్ష్యం వల్ల చనిపోయేరు. దానికి చాలా ఆగ్రహించిన మా పిఠాపురం జనం, ఆ డాక్టర్ని ఊళ్లోంచి తరిమేసేరు," అంటూ ఆయన చెప్పుకుంటూపోతుంటే ఆ శ్రీనివాసరావుగారి దగ్గర కొచ్చిన నేను, "నా జీవితంలో నూర్జహాన్ సెంటుని వాసన చూసింది ఒకే ఒక్కసారి అని ఇందాక చెప్పేను గదా?" అన్నాను.

"ఔను చెప్పేరు," అన్నాడాయన.

"ఆ పరిమళానికి ఆ వయసులో నేనెందుకంత ఇన్‌ఫ్లుయెన్స్ అయ్యేను? అన్న అంశంమీద రేపు డిస్కస్ చేద్దాం సార్," అనేసి బయల్దేరి, కీచ్‌మంటా చప్పుడొస్తున్న ఆ ఇనపగేటు లాగి బయటికొచ్చి ఆగున్న కారులో ఎక్కుతుంటే పరిగెట్టుకుంటా మా వెనకే వచ్చినా శ్రీనివాసరావుగారు, "వంటింట్లో ఫుడ్ రెడీ అవుతుంది మీకోసం. ముందు చెప్పడం మర్చిపోయినందుకు సారీ అండీ," అన్నారు.

"అయ్యో పర్లేదండీ, రేపొస్తాంగా?"

"మిమ్మల్నిలా పంపితే చాలా గొడవలయిపోతాయి మా ఇంట్లోవాళ్లతో... ప్లీజ్ కారు దిగి పైకి రండి," అంటా



డ్రైవరు సత్తిబాబువేపు చూస్తా, "నువ్వు కూడా రా తిందూ గాని," అన్నారు.

మరి తప్పక దిగి అతనెనకాలే వెళ్లేం.

పైకెక్కుతుంటే చీకట్లో మెట్ల మూల పడుకునున్న సూడికుక్క తోక మీద కాలెయ్యడంతో కయ్‌మంటా లేచి మూలుక్కుంటా కిందకెళ్లిపోయింది. పైకెళ్లేకా వంటగది లోకి పరుగెట్టుకెళ్లొచ్చిన ఆయన, "అయిపోవచ్చింది, ఐదు నిమిషాలు. రండి లోపల హాల్లో కూచుందాం," అన్నారు.

"బయట బాల్కనీలో బాగుంది గాలి బాగా వీస్తుంది," అన్నాడు వీరెడ్డిగారు.

అక్కడ లైటేసి, నాలుగు కుర్చీలు పంపించమని అరుస్తా, "రండి," అన్నారా శ్రీనివాసరావు.

"ఈ ఏరియా కెప్పుడొచ్చినా ఆ సీజన్నిబట్టి మీ పిఠాపురం రైల్వేగేటు దగ్గర దొరికే మల్లిపూలూ, మొక్కజొన్న పొత్తుల్లాంటివి కొంటుంటాను."

"ఫ్లై ఓవర్ కట్టేసేకా ఇప్పుడయ్యేం అమ్మటం లేదక్కడ."

"ఔను. ఆ గేటే తీసేసేరు."

మేం మాటాడుకుంటుంటే, "ఏవండీ... వంటయి పోయింది భోజనాలకి రావచ్చు," అన్న మాటలు వినిపించాయా చీకట్లోంచి.

"ఓసారిలా రా... నిన్ను పరిచయం చెయ్యాలి వీరికి..." అనా శ్రీనివాసరావు పిలవగానే, ఆ చీకట్లో మా వేపొస్తున్న కాళ్లగొలుసు చప్పుళ్లు బాగా దగ్గరగా వచ్చి మా ముందాగినియ్యి. ఆనాటి నూర్జహాన్ పరిమళం నా నాసాపుటాల్ని తాకింది.

"నా శ్రీమతి," అంటా ఆవిడ్ని మాకు పరిచయం చేసేరు శ్రీనివాసరావు.

తలెత్తి ఆవిడ్ని చూసిన నాకు మాట పడిపో యింది... మూర్ఛ రాబోతుంది.

ఆవిడ...


ఆనాడు నాకీ నూర్జహాన్ సెంటుని పరిచయం చేసిన అక్కాచెల్లెళ్లు విజయలక్ష్మీ, శారదల్లో... ఒకరయిన శారద.

*Poem*

Sindhu Pullapantula

# Life's Canvas

*Your life's canvas, yours to design,*
*Unaffected by past or present lines.*
*Unfulfilled dreams, painful memories too,*
*Accept life's unpredictability, anew.*
*Why worry about what's uncertain?*
*Seize today, don't wait for retirement.*
*Make a difference now, don't delay,*
*Life's purpose is yours to convey.*
*Wit Thorns or roses, the choice is yours,*
*Witheve Job or passion, love endures.*
*Be your own best friend, you deserve,*
*Delight her, and your heart will serve.*
*Take wallks together, compliment and praise,*
*Care for her in sorrow's gaze.*
*She's your best Iriend, treat her right,*
*Happiness is your inner light.*
*Perception shapes joy, choose to see.*
*Happiness within, set free.*
*Be the remote, controlling your bliss,*
*Queen of your kingdom, CEO of your wish.*






***Sindhu Pullapantula is a writer and poet whose passion for words begat at age 6. Crafting mini story books and penning her first haiku at 9, she's pursued working as a constant companion through each stage of life. Today, she balances motherhood with a career as a technical writer. While finding inspiration from her global experiences, cultural diversity and personal growth. Her poems reflect her journey of self discovery and resilience, and her belief that true strength to forged through life's challenges.***

జ్ఞాపకాలు

❖ ప. జగన్నాథశర్మ

# ఓ చలిరాత్రి...

"ప్రతి రాత్రీ ఓ గొప్ప కథే! ఆ కథను చదవాలంటే... రాత్రివేళ ఎలాంటి భయాలూ లేకుండా సంచరించాలి," అన్నాడు సుబ్బారావు.

సెకెండ్ షో సినిమా చూసి, ఇంటికి చేరుకునేసరికి ఒకటిన్నరయ్యేది. అంతవరకూ నాకు రాత్రి తెలుసు. ఆ



రాత్రులు చాలా చూశాను. తర్వాత రాత్రి గురించే నాకు తెలియదు.

" రాత్రి అన్నది గొప్ప నవలరా! పగటి కంటే రాత్రి నవల చాలా బాగుంటుంది. పిచ్చ కిక్ ఇస్తుంది," అన్నాడు సుబ్బారావు మళ్లీ.

ఒకే మాటని వాడు అటు తిప్పి, ఇటు తిప్పి చెబుతుంటే నాకు నవ్వు వచ్చింది. "చాల్లే! నువ్వూ నీ కబుర్లూ," అన్నాను. వాడు వినిపించికోలేదు. పైగా ఏఁవన్నాడో తెలుసా?

"రాత్రి అన్నది పెద్ద లైబ్రరీరా! చదువుకునేవాడికి చదువుకునే అన్ని పుస్తకాలు," అన్నాడు.

చాలా సీరియస్‌గా ఉన్నాడు సుబ్బారావు. వాడేమీ అల్లాటప్పాగా మాట్లాడడంలేదు.

"పొద్దుటిపూట నీ బుర్ర పనిచేస్తే, రాత్రిపూట నీ ఆత్మ పనిచేస్తుంది. నీ ఆత్మను నువ్వు వినగలిగితే నువ్వు గొప్ప కథలు రాయగలుగుతావు," అన్నాడు మళ్లీ. నశ్యాన్ని గట్టిగా పీల్చాడు.

"శీతకాలం రాత్రులు బలే బాగుంటాయిరా! అదీ రాత్రి రెండు గంటల నుంచీ ఉదయం అయిదు గంటల వరకూ వాటి అందాలుంటాయి చూడూ, అద్భుతం. వాటిని అనుభవించినవాడే అదృష్టవంతుడు," అన్నాడు సుబ్బారావు.

"ఈ రాత్రి రెండు గంటల నుంచీ ఉదయం అయిదు గంటలను మనం చూడబోతున్నాం. నువ్వూ , నేనూ ఈ చలిరాత్రి నగర సంచారం చెయ్యబోతున్నాం," అన్నాడు సుబ్బారావు.

సరేనన్నాను. గొప్ప కథలు రాస్తాననో, నా ఆత్మను నేను వింటాననో రాత్రి సంచారానికి నేను ఒప్పుకోలేదు. రాత్రి అన్నది ఓ పెద్ద లైబ్రరీ! చదువుకునేవాడికి చదువుకునే అన్ని పుస్తకాలన్నాడు కదా, ఆ పుస్తకాలు ఏమిటో చూద్దామనిపించింది.

సెకెండ్ షో సినిమా చూసి, రెండు సిగరెట్ ప్యాకెట్లూ, ఓ అగ్గిపెట్టె కొనుక్కుని రాత్రి సంచారానికి బయల్దేరాం. చలికి స్వెట్టర్లు వేసుకున్నాం. మఫ్లర్లు

చుట్టుకున్నాం. సిగరెట్లు తాగుతూ సంచరించసాగాం. ఊరి బజారంతా నిద్రపోతోంది. దుకాణాలన్నీ షట్టర్లు వేసుకుని ముడుచుకున్నాయి. చలిమంట వేసుకున్నా రెవరో. మంట చుట్టూ నలుగురైదుగురు కూర్చుని కనిపించారు. కాసేపు అక్కడ నేనూ, సుబ్బారావూ నిల్చున్నాం.

"డబ్బు కారులాంటిదబ్బాయి, కావాలన్న సోటుకి నిన్ను తీసుకెల్తాది. అంతేగాని, తోలడంరాని నిన్ను డ్రైవింగ్ సీట్లో కూకోబెట్టి, పెమాదాన్ని కొనితెచ్చుకోదు, ఇంటన్నావా?" అడిగారెవరో.

"ఇంటన్నా ఇంటన్నా! సెప్పుకో!" అన్నారెవరో.

"అలాగే డబ్బుకీ, గుండెకీ లంకె. అందుకే పర్సు కోసం జేబుని గుండెకాడ ఎట్టారని," నవ్వారెవరో.

నాకూ నవ్వు వచ్చింది. నేను నవ్వడం సుబ్బారావు గమనించాడు.

"ఇది కథ కాదా?" అడిగాడు.

"అవునో కాదో తర్వాత! ముందు పద," అన్నాను.

ముందుకు నడిచాం. సానివీధిలో పడ్డాం. ఆ సరికి రెండయింది. అంత రాత్రివేళకూడ సానివీధి మెలకువగానే ఉంది. పేరు మోసిన నూకాలింట లైట్లు వెలుగుతున్నాయి. విటులు వచ్చిపోతున్నారు. అటుగా చూస్తూ నిల్చున్న నన్ను, రారా అని చేయి పట్టుకుని లాగాడు సుబ్బారావు. రిక్షాస్టాండు దగ్గరగా తీసుకొచ్చాడు. పుల్లర్స్ అంతా ఎవరి రిక్షాలో వారు దుప్పట్లు కప్పుకుని నిద్రపోతున్నారు. పెద్దగా గురకలు తీస్తున్నారు. రైల్వేస్టేషన్ వైపుగా నడిచాడు సుబ్బారావు. వాణ్ణి అనుసరించాన్నేను. ఆకాశంకేసి చూసి, ఆశ్చర్యపోయాను. లెక్కలేనన్ని నక్షత్రాలు మెరుస్తూ కనిపించాయి. చీకటి రాత్రులే నక్షత్రాలను పూస్తాయి అనిపించింది. నిశ్శబ్దంగా ఉందంతా. అందాలన్నీ చీకటిరాత్రులలోనూ, నిశ్శబ్దంలోనే ఉంటాయనుకున్నాను.

రైల్వేస్టేషన్‌లో ఎవరూ లేరు. టిక్కెట్ కౌంటర్ మూసి ఉంది. తలుపుల్లేని 'విశ్రాంతిగృహం'లో ఓ ఇద్దరు పడుకుని ఉన్నారు. చిరిగిన బొంతలూ, గోనెసంచులూ కప్పుకుని ఉన్నారు. రైలులో నిద్రపోతే స్టేషన్ తప్పిపోతుంది. స్టేషన్‌లో నిద్రపోతే రైలు తప్పిపోతుంది. అందుకని ప్రయాణికుడెప్పుడూ మెలకువగానే ఉండాలన్నాడు ఓ పెద్దమనిషి. మెలకువగా ఉంటే నిద్రపోయేదెప్పుడు? అందుకే నిద్రను 'వైభవం'తో పోల్చారు.

ప్లాట్‌ఫారం మీదకి చేరుకున్నాం. అక్కడ సిమెంట్ బెంచీమీద నేనూ, సుబ్బారావూ కూర్చున్నాం. అక్కణ్ణుంచి చూస్తే, దూరంగా ఓ పల్లెటూరు మిణుకుమిణుకుమంటూ మెరుస్తూ కనిపిస్తోంది. దగ్గరగా ఉన్న శ్మశానంలో ఏ వెలుగూ లేదు. చీకటి చిక్కగా ఉందక్కడ. చెట్టుకి వేలాడుతూ గబ్బిలాలు ఉన్నాయేమో! నానా రభసా చేస్తున్నాయి.

గుండెల చుట్టూ చేతులు బిగించి, బరువెక్కిన కళ్లను మూసుకున్నానోలేదో... తెరిచేసరికి తెల్లారిపోయింది. ఎక్కడపడితే అక్కడ ముద్దముద్దలుగా వెలుగు. చూసి, తట్టుకోలేకపోయాను. రాత్రి చీకటి ఆకర్షించినట్టుగా ఈ వెలుగెందుకో నన్ను ఆకర్షించలేదు. ఏదో కోల్పోయినట్టనిపించింది. లేచి నిల్చుని, పక్కకి చూస్తే సుబ్బారావు లేడక్కడ. ఏమైపోయాడు? ఎక్కడకి వెళ్లాడు? పిలిచాను. పలకలేదు. అరిచాను. జవాబులేదు. పరుగున వాళ్లింటికి వెళ్లాను. అడిగాను.

"సుబ్బారావు ఇంటికొచ్చాడా?"

"ఇంటికి రావడం ఏమిటి? మతిపోయిందా? ఏం మాట్లాడుతున్నావు? వాడు చనిపోయి ఆర్నెల్లయింది కదా?" అన్నది సుబ్బారావు చెల్లి.

అవును కదా!? అనుకున్నాను.

భయపడలేదు.

చలిరాత్రి జ్ఞాపకాన్ని మనసులో పదిలంగా దాచుకున్నాను. గుండెలో వాణ్ణి అభినందించాను. ❀

కథ



* కరుణకుమార్

# వాంటేజ్ పాయింట్



కరుణకుమార్ మొదటి కథ చున్నీ కొత్తకథ 2017లో ప్రచురితమైంది. పది కథలు రాసారు. పలాస 1978, శ్రీదేవి సోడాసెంటర్, మట్కా సినిమాలకు, మెట్రోకథలు, ఆంథోలజీ, కళాపురం ఓటీటీ సినిమాలకు రచన, దర్శకత్వం వహించారు. సవర్లకొండ కథాసంపుటి ప్రచురించారు. నివాసం హైదరాబాద్.



ఆలోచనల్లోను, వాతావరణంలోను స్పష్టత లేదు.

విసుగు పుట్టిస్తూ వర్షం ఆగి ఆగి పడుతూనే ఉంది. రోడ్లు అసలేం బాలేవు. అసలీ ఊరికి రోడ్లు లేవు. చలి కాలం, అదీ డిసెంబర్ నెల, వర్షం పడుతుందన్న విషయం నాకసలు బొత్తిగా తెలీదు. నాతో పాటొచ్చిన వెంకట్రమణకు కూడా తెలీదనుకుంటా. తెలిసుంటే వచ్చేటప్పుడే ఒక గొడుగో, రెయిన్‌కోటో బేస్ క్యాంప్ నుండి తెచ్చుకునే వాళ్లం.

నాకు, రమణకూ ఈ ఊరికి రావటం మొదటి సారి. రమణ రెండేళ్లుగా ఈ ఏరియాలోనే పనిచేస్తున్నాడు. పొద్దున్నుండీ ఇద్దరం రావలసిన మనిషి గురించి ఒకే దగ్గర కూర్చుని ఎదురుచూస్తున్నాం.

“ఈ వర్షంలో ఫారెస్ట్‌నుండి రిస్క్ తీస్కొని రాడు,” అని మూడుగంటల టైమప్పుడు రమణ చెప్పేశాడు.

మధ్యాన్నం మూడుగంటల సమయానికే చీకటి పడిపోయింది. మొత్తం మంచు, ఆగి ఆగి కురుస్తున్న వర్షం. ఏజెన్సీ చాలా విచిత్రంగా ఉంది. మా ఉద్యోగాలు కూడా అలాంటివే. చాలా విచిత్రమైనవి.

నేను వారం క్రిందటే టాస్క్‌ఫోర్స్ నుండి ఇంటిలిజెన్స్‌లోకి వచ్చాను. వైజాగ్‌లో తొట్లకొండ దగ్గర మా బేస్ క్యాంప్. నిన్న సాయంత్రం ఇన్ఫర్మేషన్ వచ్చింది. పొద్దున్నే బయలుదేరాం. యాభైవేల డబ్బులు, ఇద్దరివీ వెపన్స్. అంతకుమించి పెద్ద సామగ్రి ఏమీలేదు. నేను షేవింగ్ చేసుకోబోతుంటే వద్దు అన్నాడు రమణ. షూస్ కూడా వద్దన్నాడు. చలిగా ఉంటుంది. స్వెట్టర్ తెచ్చుకో... జాకెట్స్‌లాంటివి వద్దు అన్నాడు.

ఇంటిలిజెన్స్‌లో మాకు పోలీస్ కటింగ్ ఉండదు. చూస్తే పోలీస్ అని అనిపించే బాడీలాంగ్వేజ్ అసలు ఉండకూడదు. ట్రైనింగ్‌లో మొదట చెప్పేది అదే. బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఉన్న ఆఫీస్ స్మార్ట్ ఫోన్లు తప్ప డ్యూటీలో వేరేవి వాడకూడదు. అంతే. ఇప్పుడు ఆ ఫోన్‌లో ఒక్క పాయింట్ సిగ్నల్ కనిపిస్తోంది.

పనంటే విచిత్రంగా ఉంటుంది అని చెప్పాకదా... ఇలాగే హఠాత్తుగా ఆఫీసు నుండి ఆర్డరొస్తుంది. ఫలానా చోటుకెళ్లి, ఫలానావాణ్ని కలిసి ఫలానా డబ్బిచ్చి ఫలానా ఇన్ఫర్మేషన్ తీసుకురండి అని.

నిజంగా అవతలి వ్యక్తిని మేం కలుస్తామోలేదో మాకు, డిపార్ట్‌మెంట్‌కు గ్యారెంటీ లేదు. ఒకవేళ తెచ్చినా ఇన్ఫర్మేషన్ కరక్టోకాదో చివరి నిమిషందాకా తెలీదు. ఆపరేషన్ వింగ్ నుండి కూబింగ్‌కు వెళ్లి ఆపరేషన్ సక్సెస్ అయితేగానీ ఆ ఇన్ఫర్మేషన్‌కు విశ్వసనీయత ఉండదు. చాలాసార్లు ఫెయిలవుతాం.

కానీ తప్పదు. నిరంతరం సమాచారం సేకరిస్తూనే ఉండాలి. లంచం ఇచ్చి పని చేయించుకున్నా, సమాచారం రాబట్టుకున్నా మా డిపార్ట్‌మెంటే... ఒకటే తేడా ఇక్కడ పోలీసులు లంచం తీసుకోరు. ఇస్తారు.

అలాంటిదే ఈ పని. అడవి నుంచి మనిషొక డొస్తాడు. ఈ ఊరి బస్టాండ్‌లో కలుస్తాడు. డబ్బులిస్తే సమాచారం ఇస్తాడు. అటూఇటూ ఏమైనా జరిగితే ప్రాణ రక్షణకు వెపన్స్ అని తీసుకొస్తాంగానీ, ఒకసారి యుద్ధభూమిలోకి వెళ్తున్నామంటే... దేనిమీదా ఆశలు లేనట్లే, ప్రాణంతోసహా...

ప్రాణభయంకన్నా... ముక్కు మొహం తెలియని ఒక మనిషి గురించి వేచి ఉండడం కఠినం. మేము ఈ ఊళ్లో దిగి దాదాపు ఆరుగంటలవుతూంది. మధ్యలో విసుగుపుట్టి అలా ఊరులోకెళ్లి తిరుగుదామనుకున్నా వర్షం. ఛ... ఒకే ఊరట... బస్టాండ్ దగ్గర బడ్డీపాక... అందులో మాక్కావలసిన సిగిరెట్లు దొరకటం.

మేం కూచున్న బస్టాండ్ నిజానికి రేకుల షెడ్డు. సిమెంట్‌తో ఒకవైపు గోడ కట్టారు. ఇంకోవైపు కడుతూ ఆపేశారు. గోడలు పాచుపట్టేశాయి. పదిమంది నిలుచున్నా నిండిపోతుంది ఆ షెడ్డు. ఈ ఊరికి బస్సు పొద్దున్నొస్తుంది. మనుషుల్ని దించేసి మంచింగిపుట్టు మీదుగా పాడేరుకు వెళ్తుంది. మళ్లీ సాయంత్రం ఐదున్నర ఆరు మధ్యలో తిరిగొస్తుంది. మేం అందులో వెనక్కి వెళ్లిపోవాలి.

ఆ ఊరు చాలా గుంభనంగా ఉంది. చాలా తక్కువ ఇళ్లు... తక్కువ మనుషులు... మమ్మల్ని చూస్తే ఖచ్చితంగా వాళ్ల మనుషులం కాదని ఎవరైనా గుర్తించగలరు. చాలావరకు మంగోలియన్ మొహాలు. గిరిపుత్రులు.

మేం కూర్చున్న ఆరుగంటల్లో బడ్డీపాకలో అసలు బేరం ఏమీలేదు. మేం చాలాసార్లు టీ తాగాం. బన్ను టీలో ముంచుకుని మధ్యాన్నం భోజనం అయిపోయిం దనిపించాం. మేం ఎదురుచూస్తున్న మనిషి రాలేదు. ఊరి లోనే చీకటి పడిపోయింది. అడవినుంచి మనిషొస్తాడన్న ఆశ నాకైతేలేదు. కానీ అలా అనుకోవడానికి వీల్లేదు. బస్సొచ్చేదాకా చూడవల్సిందే. అదే డ్యూటీ.

వర్షం పెద్దదయ్యింది. చూస్తుండగానే చీకటి చిక్క బడింది. పది నిమిషాల్లో అసలేం కనబడనంత చీకటి. చలి ఎక్కువైంది. ఇద్దరం స్వెట్టర్‌లు వేసుకున్నాం.

"వస్తాడంటావా," రమణను అడిగాను.

"చెప్పలేం. వర్షం తగ్గొచ్చు. ఆ మనిషి ఊరిలోనే ఉన్నాడేమో. రావచ్చు. రాకపోవచ్చు. టీ తాగుదామా..."

అదృష్టం ఏంటంటే... మేం కూర్చున్న ఆ డొక్కు బస్టాండ్‌కు ఆనుకునే బడ్డీపాక. తడవకుండా వెళ్లొచ్చు. ప్రస్తుతానికున్న లగ్జరీ అదే.

"నాకాకలేస్తోంది," లేస్తూ అన్నాను.

బడ్డీకొట్టు పాకలో బొగ్గుల పొయ్యి పొద్దున్నుండీ మండుతూ ఉంది. కొట్టునీ, పాక హోటల్‌నీ నడుపు తున్నది ఓ పెద్దాయన. అరవై ఏళ్లు ఉండొచ్చు. పేరడిగితే 'డిమ్మిరి' అని చెప్పాడు. స్పష్టంగా తెలుగు మాట్లాడు తున్నాడు. భారతదేశంలో అందరి దగ్గరా ఉన్నట్లే అతని దగ్గరా ఓ ఫోనుంది. అంత చిరాకయిన వాతావరణం అతనికి అలవాటే అని అతని మొహం చెప్తోంది.

"పొద్దున్నుండీ చూస్తున్నాం. పెద్ద బేరమేంలేదు. కిట్టుబాటవుతుందా అయ్యా," రమణ అడిగాడు గ్లాసును ఊదుతూ... మాట కలుపుతూ...

"వర్షం లేకపోతే బేరముంటాది బాబూ... రోజుకి ఆరు పాకెట్లు పాలు చెల్లిపోతాయి. సుట్టా, బీడీ, సిగిరెట్లు ఈ ఊరిలోట నా ఒక్కడి దగ్గరే దొరుకుతాయి. లోపుట ఒక కొట్టుంది కానీ అక్కడివి అమ్మరు."

"అదిసరే... కిట్టుబాటు అవుద్దా," ఎకనామిక్స్ మాట్లాడాడు రమణ.

"కిట్టిబాటుతోటేం పనిలేదు బాబు... ఏదో కాల చ్ఛేపమయిపోద్ది."

ఇద్దరం టీ ముగించాం.

రమణ ఇంకా మాట్లాడదాం అనుకున్నా డిమ్మిరి అంత అవకాశమివ్వకుండా మా గ్లాసులు పట్టుకుని పాక మూలనున్న నీళ్లగోలెం వైపు వెళ్లిపోయాడు.

ఇద్దరం మళ్లీ కూచున్న చోటికొచ్చి సిగిరెట్లు వెలిగించాం.

వర్షం జల్లులాగా పడుతూనే ఉంది. గొడుగేసుకుని ఎవరో దూరంగా వస్తున్నారు. మాకోసమేమో అని అనిపించింది. ఆ మనిషి అసలు మావైపే చూడలేదు.

ఎదురుగా అసలేం కనబడ్డంలేదు. టైం అయిదయి పోయింది. చీకటి. మనుషుల అలికిడి లేదు. కప్పలు, కీచురాళ్ల శబ్దం ఎక్కువైపోయింది. అప్పుడు మొదలైంది మాకసలైన అవస్థ.

ముందు ఒకటి కరిచింది. తర్వాత ఇంకొకటి... గండుచీమల సైజులో దోమలు. ఏజెన్సీ దోమలు... సూదితో పొడిచి... లోపలికి దురదమందు ఎక్కించి నట్లుగా దురద... సలుపు...

టప్... టప్... టప్... దోమలు కొట్టడానికి రెండు చేతులూ సరిపోవట్లేదు మా ఇద్దరికీ. టైం అయిదున్నర. మళ్లీ కిళ్లీకొట్టు దగ్గరకెళ్లాం. డిమ్మిరి చుట్ట కాల్చు కుంటున్నాడు.

"బస్సు ఏ టైంకొస్తుంది మాములుగా," అడిగాను.

"మీరు బస్సుకోసం చూస్తున్నారా?"

"అవును, ఏం?"

డిమ్మిరి మావైపు జాలిగా చూశాడు.

"టైమెంత బాబూ."

"అయిదున్నర."

"మామూలుగైతే ఈ టైంకి వచ్చియ్యాల బాబు గారూ... రాలేదంటే ఈ మంచులోట డ్రైవేరికు కళ్లు కనబడాల కదా... పాడెర్లో ఆపేస్తారు కొన్నిసార్లు... ఉండండి. అడుగుతాను," ఫోన్ తీసి నొక్కాడు.

అవతల ఎవరో ఫోనెత్తారు. మాట్లాడుతున్నాడు.

గిరిపుత్రుల భాష. బస్సు అన్న పదం తప్ప ఒక్క ముక్క అర్థంకాలేదు.

నిరాశగా చూశాడు డిమ్మిరి.

"బస్సు రాదు బాబుగారూ... పాడేరులో తెలిసి నోళ్లను అడిగాను. బస్సు పాడేరే ఎల్లలేదట. మజ్జెలోనే బురదలోన దిగబడిపోయి ఆగిపోయిందట. పాడేరెల్తే కదా తిరిగొచ్చేది. ఈవేళకు రాదు. మళ్లీ రేప్పొద్దున్నో, మజ్జానమో."

అప్పుడు కలిగింది భయం...

మా దగ్గర రెండు గన్లు తప్ప ఇంకేంలేవు. రేపటి దాకా ఈ బస్టాప్‌లో, ఈ దోమల మధ్య, కనీసం కప్పుకోవ డానికి ఏమీ లేకుండా...

రమణ ఫోన్ చేశాడు. వైజాగని తెలుసు. ఐదు నిమిషాలు పక్కకెళ్లి మాట్లాడొచ్చాడు. నేనీలోగా సిగిరెట్టొకటి కాల్చాను.

రమణ కళావిహీనమైన మొహంతో వచ్చాడు. మొహంలో యాంగ్జైటీ కనిపిస్తోంది. దగ్గరకెళ్లి అడిగాను.

"ఏంటి సంగతి?"

"సిగ్నల్ బాలేదు. సరిగ్గా వినిపించట్లేదు. కింద నుండి వెహికల్ కూడా రాలేదంట. బ్యాడ్ వెదర్. ఘాటీ ఎక్కింతర్వాత గట్టిగా రెండు కిలోమీటర్లు కూడా రాలే రంట. ఈ రాత్రికి ఇక్కడే సేఫ్‌గా చూసుకుని ఉండి పొమ్మన్నారు," చెప్పాడు

"సేఫ్‌గా ఉండే ప్లేస్‌లోనా ఉన్నాం మనం," మళ్లీ గొణిగాడు.


నేను చుట్టూ చూశాను.

చీకటి... వర్షం... మంచు... డిమ్మిర పాక... అందులో దీపం, చుట్టూ ఎరుపెక్కిన అడవి. అరికాళ్లల్లో చెమట పట్టడం తెలుస్తూ ఉంది.

"లాడ్జి ఏమన్నా ఉందేమో మునిలోద్దుడుగుదాం పద," లేచాను.

డిమ్మిరి ఏంటన్నట్లు చూసాడు. కప్పల అరుపులు చాలా వికృతంగా వినిపిస్తున్నాయి. భయం. చిరాకు. అమ్మకు ఫోన్ చేసి మాట్లాడాలనిపించింది. ఫోన్ చూసాను. సిగ్నల్ ఒక్క పాయింట్ వచ్చి పోతూ ఉంది.

"ఈ రాత్రికి ఉండడానికి లాడ్జి దొరుకుతుందా?"



డిమ్మిరి నవ్వాడు. రెండు పళ్లమధ్య ఖాళీ ఆ బుడ్డి దీపం వెలుగులో తమాషాగా కనిపించింది.

"ఊళ్లోటున్నదే వంద, నూటేబైమంది. లంబసింగి, అరుకులాగా ఊరు సూడ్డానికి ఇక్కడికి మనుషులురారు. అక్కడ ఓటల్లుంతాయి బాబుగారూ. ఈ ఊర్లోట సూడ్డానికి నా ఒటేలుబడ్డీ తప్ప ఇంకేట్నేదు."

గొంతు నుండి పాదం దాకా వేడి ఉండ ఒకటి సర్రున ప్రయాణిస్తూ వెళుతున్నట్లు అనిపించింది నాకు. భయమా అది? అవును భయమే... ఈ రాత్రికి ఆ భయం పెద్ద కొండచిలువలా మమ్మల్ని చుట్టేసి చంపేస్తుందన్న ఊహకు డిమ్మిరి మాటలు సరిగ్గా వినిపించడంలేదు.

రమణ ముందు తేరుకున్నాడు. సీనియర్. ఇలాంటి వెన్నో చూసుంటాడు. "తినడానికేమైన దొరుకుతుందా..." రమణ అడగ్గానే నాకు ఆకలి గుర్తొచ్చింది.

డిమ్మిరి తలూపాడు.

"కొంచేపటిలో అన్నం వండేస్తాను. గెంజన్నం, ఊరగాయ..."

ఇద్దరం మొహాలు చూసుకున్నాం.

"వేడి వేడిగా బాగుంతాది బాబూ... ఏటి అన్నం పొయ్యిక్కించీదా?"

నేను క్షణం ఆలోచించలేదు.

"పెట్టు," జేబు నుండి వందరూపాయలు కాగితం తీసిస్తూ అన్నాను.

డిమ్మిరి తీసుకోలేదు. ఆ నోటువంక అసలు చూళ్లేదు. అరగంటలో బొగ్గుల పొయ్యి మీద అన్నం ఉడికింది. మరమరాల సైజులో అన్నం మెతుకులు. వేడి గంజి, నిమ్మకాయ ఊరగాయ పాకెట్టును నంజుకుని తింటుంటే గంజి ఇంత రుచిగా ఉంటుందని, మిల్లు బియ్యం అన్నానికి అలవాటు పడిన నా నాలుకకు ఈ పూటే తెలిసింది.

టైం ఏడయ్యింది. చార్జర్లు లేవు. ఇంటికి మళ్లీ ఫోన్ చేస్తామోలేదో ఈ రాత్రికి మేము బతికి బయటపడితేగానీ తెలీదు.

కనిపించడానికి చిన్న ఊరులా ఉన్నా, ఇది వాళ్లకు చాలా ముఖ్యమైన పాయింట్. అడవిలో ఇక్కడ నుండి రెండు కిలోమీటర్లు దాటగానే సరిహద్దు మారిపోతుంది. జియో మ్యాపింగ్‌కు అంతుపట్టని గుట్టలు, సరస్సులు, చిన్న చిన్న చెరువులు, లాండ్‌మైన్లు పెట్టడానికి అనువుగా చదును చేసినట్టుండే నేల. వాళ్ల ప్లీనరీలు నిర్వహించు కోవడానికి, ఎవర్నైనా కలవడానికి ఈ ఊరు చాలా అనుకూల ప్రాంతం. వాళ్ల మనుషులు మా డిపార్ట్ మెంట్‌లో ఉన్నట్లే... వాళ్లలో మాకోసం పనిచేసే వాళ్లుంటారు. కొందరు కుటుంబంకోసం, చాలామంది డబ్బుల కోసం ఈ వృత్తులని ఎంచుకుంటారు. రెండు వైపులా సిన్సియర్‌గా పనిచేస్తారు. మానవస్వభావ వైచిత్రి.

అలాంటి దగ్గర ఇద్దరు ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్స్ గన్స్‌తో ఏ బ్యాకప్ లేకుండా ఎటూ కదల్లేని పరిస్థితిలో చిక్కుకుపోవడం అంటే... క్రింద బేస్ క్యాంప్‌లో ఈపాటికి ఒక మీటింగ్ ఖచ్చితంగా జరుగుతూ ఉంటుంది. తేలికైన విషయంకాదు. డిపార్ట్‌మెంట్ మమ్మల్ని, మా ప్రాణాల్ని అంతా తేలిగ్గా తీసుకోలేదు. ఎందుకంటే... ఇద్దరు పోలీసుల్ని పెట్టుకుని వీళ్లు చెయ్యగలిగిన డిమాండ్లు చిన్నవిగా ఉండవు.

చీకటి, గాలి, ఆ గాలితోపాటు మొహానికి కొడు తున్న చలి. దోమలు... గుండెల్నిండా భయంతో ఇద్దరం కూర్చున్నాం. వర్షం హఠాత్తుగా ఆగింది. ఒక్కసారి వాతా వరణ శబ్దంలో మార్పు...

డిమ్మిరి కొట్టు మూసేస్తూ... మావేపు చూశాడు. అతనికి చీకట్లో ఉన్న మేం కనిపించం. అతను బుడ్డి వెలుగులో కనిపిస్తున్నాడు.

కళ్లు చిట్లించి చూస్తూ, "ఓ బాబుగారూ... బాబు గారూ..." గట్టిగా పిలిచాడు.

ఇద్దరం లేచెళ్లాం.

"ఇక్కడ ఉండలేరు, పడుకోలేరు. ఉండండి. వర్షం తగ్గింది. నేనేటైన సెయ్యగలనేమో సూస్తాను," అంటూ ఫోన్‌లో మీటలు నొక్కాడు.

ఏం మాట్లాడాడో ఈసారీ అర్థంకాలేదు. 'ఉండండి,' అన్నట్లు సైగ చేశాడు.

కొట్టు కట్టేసి, పొయ్యి ఆర్పి, గిన్నెలు పాక ఓరగా సర్దుతుంటే వినిపించింది... మోటార్ సైకిల్ శబ్దం.

హెడ్‌లైట్ వెలుగుకు కళ్లు అలవాటుపడక అవస్థ పడు తుండగా అతను బండి దిగాడు.

లోకల్ మనిషి అని తెలుస్తోంది. కళ్లు బాగా ఎర్రగా, ఉబ్బి ఉన్నాయి. లుంగీ, పైన షర్టు, ఆపైన స్వెట్టర్, మంకీ క్యాప్‌తో ఉన్నాడు. డిమ్మిరితో కూడా ఏం మాట్లాడకుండా నేరుగా మాదగ్గరకే వచ్చాడు.

"రండి సార్."

మాకర్థంకాలేదు. అయోమయంగా ఉంది.

"రండి సార్... ఈ రాత్రికి నా రూమ్‌లో ఉండండి. నేనొక్కడ్నే... ఎవరూ లేరు... రండి..."

డిమ్మిరి మావేపు చూసి, 'వెళ్లండి పర్లేదు,' అన్నట్లు తలాడించాడు.

నాకు మనసు ఏదో కీడు శంకిస్తోంది. రమణ క్కూడా అలాగే ఉందేమో... ఇంకాసేపట్లో డిమ్మిరి కొట్టు కూడా చీకటైపోతే, మళ్లీ వర్షం పెద్దదయితే ఏం జరుగు తుందో ఇద్దరికీ తెలుసు. రమణ ముందు కదిలాడు. క్యాలిక్యులేటెడ్ రిస్క్ తీసుకునే సమయం కాదది. ఖచ్చితంగా రిస్కే..

నేను మధ్యలో కూర్చున్నాను. వెనుక రమణ. స్ప్లెండర్ పాత మోడల్ అది. నాకు చాలా ఇష్టమైన బండి. అతను ముందుకు పోనిచ్చాడు. చల్లని గాలి మొహం పై కొడుతోంది. డిమ్మిరి పాకకొట్టు దూరంగా కనిపిస్తూ అదృశ్యమవుతూ ఉంది.

భయంకరమైన చీకట్లోకి మేం ప్రవేశించాం. బండి హెడ్‌లైట్ వెలుగులో దారి కొంచెం కనిపిస్తోంది. ముందు, ప్రక్కల అసలేం కనిపించట్లేదు. చిన్నగా చినుకులు మొదలయ్యాయి.

బండి దాదాపు ఐదు కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత కొండ దిగుతున్నట్లు తెలుస్తూ ఉంది. కంకరరోడ్డు. అతను చాలా సుశిక్షితుడిలా బండి నడుపుతున్నాడు. కొడుతున్న ఎదురుగాలికి అతని బట్టలమీద నుండి వచ్చే వాసన, అతను తాగిన ఆల్కహాల్ వాసనా నాకు తెలుస్తోంది. వికారం...గా ఉంది.

బండి ఆపాడు. చీకట్లో నలుపలుకలుగా పెద్ద ఆకారం... అందులోంచి చిన్న వెలుగు... వర్షం మళ్లీ పెద్దదవ్వటానికి సూచనగా చినుకులు పెద్దవయ్యాయి. అతను పరుగెత్తుకెళ్లి తలుపు తీశాడు. ఇనుపగొళ్లెం భయం కరంగా చప్పుడు చేసింది. అతను తలుపు తెరవగానే లోపలున్న లాంతరు వెలుగులో దారి కనిపించింది. క్రమేపీ అర్థమైంది. అది రూమ్ కాదు... కంటైనర్... సరుకులు చేరవేసే కంటైనర్... లోపలికెళ్లాం. ఆ కంటైనర్‌కు కిటికీ ఆకారంలో కోసి అద్దం బిగించారు. అంతకుమించి ఏంలేదు. పకడ్బందీగా ఉంది.

అతను బట్టలు మార్చుకున్నాడు. క్యాప్ తీశాడు. చాలా మొరటుగా ఉన్నాడు. జుట్టు, గడ్డం, ఎర్రని కళ్లు... ఆకారంలో లేని శరీరం... బహుశా ముప్పై, ముప్పై ఐదు ఏళ్లుండొచ్చు.

మూలనున్న చాపలు తీసి పరిచాడు. చిన్న చెక్క అల్మారాలోంచి ఉతికిన ఎర్ర టవల్ తీసిచ్చాడు. కళ్లు వెలుతురికి అలవాటుపడ్డాయి. ఆ కంటైనర్‌లో ప్రతీ అంగుళం నా పోలీస్ కళ్లకు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది.

ఇద్దరం తలలు తుడుచుకున్నాం.

ఆ ప్రదేశమంతా ఒకరకమైన వాసన. బట్టలు ఉతికాక ఆరకపోతే ఆ బట్టల్లోంచి వచ్చే వాసన. దానికి సారావాసన తోడైతే... ఒకలాంటి ఇబ్బందికరమైన వాసన.

అతను మూలనున్న చెక్క అల్మారా నుంచి ఒక క్రమం లేకుండా కుక్కిన బట్టల్లోంచి ఒక పెద్ద దుప్పటి తీసిచ్చాడు. ఒక మూల పరిచాడు. ఇద్దరం కూర్చున్నాం. అతను దీపపు వత్తిని పెంచాడు. కాంతి ఎక్కువైంది.

కంటైనర్‌లో ఒక మూల చెక్కబల్ల ఉంది. దానిపై ఒక స్టవ్. పక్కనే 5 కేజీల గ్యాస్ సిలెండర్... కొన్ని వంట పాత్రలు. ఆ పక్కనే అస్తవ్యస్తంగా వంటసామగ్రి. ఒలికి పోయి ఉన్న నూనె సీసా... ఎండిన అన్నపు మెతుకులు...

అతను ఆ సామాన్ల మధ్యలోంచి వెతికి తీసినట్లు ఒక సీసా తీసాడు. గాజు సీసా. లోపల నీరులా ఉంది. కానీ అది నీరు కాదు. సారా అది. నాకు తెలుసు. పదుల సంఖ్యలో సారాబట్టీలకు రైడ్‌కు వెళ్లినవాణ్ణి నేను. టాస్క్

ఫోర్స్‌లో ఉన్నప్పుడు టెక్కలి ప్రాంతాల్లో, ఉద్దానంలో, మాకివి అలవాటే. రైడయ్యాక ఒకట్రెండు సీసాలు మావాళ్లు తీసుకొచ్చేవాళ్లు. పిత్తపరిగెల్ని పులుసు పెట్టుకుని ఆ సారాను మూడు ఔన్సులు తాగితే స్వర్గం కనిపించేది. చాలా ఘాటుగా ఉంటుంది. గొంతు మండుతుంది. అది తాగాలంటే అలవాటు ఉండాలి.

"రెండౌన్సులేస్తారా సార్... జీలుగు... సవర్లు కాసే సారా... బావుంటాది," గ్లాసులు కడుగుతూ అడిగాడు.

రమణ ఫోన్‌లో ఏదో నొక్కుతున్నాడు. నాకే మెసేజ్ పంపాడు. "NO."

నేను వద్దనట్లు తలూపాను. అతను దాని గురించి ఎక్కువ ఆలోచించలేదు. ఎక్కడ్నుంచి తీసాడో దోమల చక్రం వెలిగించాడు. దాని పొగ మెల్లగా కంటైనర్‌నిండా వ్యాపిస్తుంటే... సారాని ఒక గ్లాసులో పోసి, నీళ్లు కలుపుకుని గటగట తాగేసాడు.

మేం ఇద్దరం దుప్పటిమీద కూర్చున్నాం. బ్యాగును తలక్రింద పెట్టుకోవడానికన్నట్లు పెట్టాం.

"ఇందాకే మొదలుపెట్టానా్సర్. మా నాన ఫోన్ చేసి మీ గురించి చెప్పాడు. మజ్జెలో ఆపీసొచ్చాను," గ్లాసును పక్కకు పెట్టాడు.

"డిమ్మిరి మీ నాన్నా," రమణ అడిగాడు.

"ఆ... మా నాన్నే... పేర్లు సెప్పుకున్నంత పరిచయమైందా మీ మజ్జ," ఏదో వెతుకుతూ ఉన్నాడు బొడ్లో చెయ్యిపెట్టి.


నాకు ఏదో కొట్టుకుంటూనే ఉంది. ఏదైతే అయ్యింది. ఇక్కడ్నుంచి వెళ్లిపోదామనిపిస్తోంది.

"మీ పేరేంటి?" మళ్లీ రమణ అడిగాడు.

ఆ రాత్రిపూట... మేం ఆ స్థితిలో లేకపోతే అంత మర్యాదగా అతన్నీ, డిమ్మిరినీ రమణ సంబోధిస్తాడని నేననుకోవట్లేదు. నేను కూడా అంతే...

"మీనకేతన... మిన్నాడంటారు అందరూ... మీరు మిన్నా అని పిలొచ్చు."

అతనికి కావలసింది ప్యాంట్ జేబులోంచి తీసాడు. ఒక కాగితం పొట్లం...



"శీలావతి... రెండు దమ్ములు లాగుతారా?" పొట్లం విప్పి ఆకుల్ని, గింజల్ని చకచక వేరు చేస్తూ... ప్రాసెస్ చేస్తూ అడిగాడు.

"అలవాటు లేదు," రమణ.

"ఈ వాతావరణంలో రెండు దమ్ములు లాగి ఆలోచించకుండా పడుకుంటే హాయిగా ఉంటాది."

"వద్దు... ఒకసారి తాగాను... తర్వాతెప్పుడూ తాక్కూడదనుకున్నాను," చెప్పాను.

"శీలావతి తాగుండరండీ మీరు. శీలావతి ఫస్ట్ క్వాలిటీ ఇది. ఇక్కడ్నుంచి బొంబాయి, మద్రాసు, కలకత్తా, ఢిల్లీ వరకు ఎల్తాది. మీకిప్పుడు కనిపించదు కానీ... రేప్పొద్దున్న చూస్తే... కొండ దిగువున ఊర్లు కనిపిస్తాయి. అక్కడ పండిస్తారు. గొప్ప సరుకు. రెండు దమ్ములు లాగండి పర్లేదు..."

అతని భాష చాలా బావుంది, యాస లేదు.

"మీరేం చేస్తుంటారు. మీ నాన్నగారు మీతో ఉండరా..." అడిగాను.

"నేను ఇప్పుడు ఖాళీ... మాకు తాతల నుండొచ్చిన పోడు పన్నెండెకరాలుంది. అక్కడకూడా... కొర్రలు, జునువులు, జొన్నలు పండిస్తాం. ఇదిగో ఇప్పుడు మనమున్న ఈ ప్లేసూ మాదే. వైజాగ్ రెడ్డిగారొకాయిన ఇది వ్యూపాయింట్‌లాగా డెవలప్ చేద్దామనుకున్నారు. గవర్నమెంటు లా ప్రకారం మేము లావాదేవీలు చెయ్యకూడదు. అందుకని మాకు డబ్బులిచ్చి ఈ ప్లేస్ బాగుచేయించాడు. కన్‌స్ట్రక్షన్ స్టార్ట్ చేద్దా మనుకుని... ఈ బంకర్ తెప్పించి పని మొదలుపెట్టినప్పుడు... పైన ఊరిలో ఇన్సిడెంట్ అయింది."

"ఏం ఇన్సిడెంట్..."

లాఘవంగా పరిచిన బీడీ ఆకులో శీలావతిని సర్దుతూ చుడుతున్నాడు.

"గిరిజన ఎమ్మెల్యేని అన్నలు దారికాసి చంపేసారు కదా, తర్వాత రెడ్డిగారు మరిటు రాలేదు. మాకు బయానా ఇచ్చిన డబ్బులు తిరిగడగలేదు. నేను ఈ బంకర్‌లో ఉంటన్నాను. పనుంటే ఊరికెళ్తాను. నాకు మా నానకు మాటల్లేవు," నవ్వాడు.

'ఫర్' మన్న శబ్దంతో బీడీ ముట్టించాడు బయటకెళ్తూ...

"పడుకోండి సార్... నాకంత బేగి నిద్దర్రాదు... పడుకోండి," అని బయట కెళ్లిపోయాడు.

టప్... టప్... టప్... టప్‌మని వర్షపు శబ్దం పైకప్పు రేకుకు తగిలి వినిపిస్తూ ఉంది...

"నాకెందుకో ఎళ్లిపోదాం అనిపిస్తోంది రమణా. మనిషి చూస్తే డేంజర్‌గా ఉన్నాడు... ట్రాప్ అంటావా...?" గుసగుసగా అడిగాను.

"ఎక్కడికెళ్తాం? నువ్వన్నట్లు ట్రాప్ అయితే చచ్చిపోవడం తప్ప ఏంచేస్తాం?"

"చంపర్లే... వాళ్ల హాండోవర్‌లో ఉంచుకుని డిమాండ్ చేస్తారు."

"మంచిమాటలు రావా నీకు..."

"ఆ పుస్తకాలు చూడు... అందులో సగం ఆళ పుస్తకాలే... ఈడు ఖచ్చితంగా ఆళ మనిషే..."

"మన దగ్గర గన్నులున్నాయ్..."

"ఆడు బయటకెళ్లింది ఫోన్ చెయ్యడానికి... నాకు క్లియర్‌గా కొడ్తుంది."

"ఫోన్ అక్కడే ఉంది... చూడు."

అవును, ఫోన్ అతను కూచున్న చాపమీదే ఉంది.

తలుపు చప్పుడైంది. అతను లోపలికొచ్చాడు. తలుపు గొళ్లెం వేశాడు. చాప మీద కూర్చుని తలగడలా ఉన్న గుడ్డమూటను సర్దుకున్నాడు. మమ్మల్ని చూసి నవ్వాడు. ఆ ఎర్రని కళ్లు మరింత ఎర్రగా ఉన్నాయి. శీలావతి ప్రభావానికి చిన్నగా అయిపోయాయి అతని కళ్లు.

"గుడ్ నైట్ సార్... మంచి సరుకు సార్... కిక్కెక్కేసింది. నిద్దరొచ్చేస్తోంది..." పడుకున్నాడు.

బయట వర్షం ఆగినట్లుంది. పైకప్పుమీద వాన చినుకుల శబ్దం ఆగింది. దోమల చక్రపు పొగ పూర్తిగా వ్యాపించి... ఇంతకుముందున్న వికారపు వాసనను మరిపిస్తోంది...

'నిద్రొస్తోందా?' రమణ వాట్సప్‌లో అడిగాడు.

నేను ఎమోజీతో నవ్వాను.

“ఒక పని చేద్దాం... వంతులుగా కాపలా ఉందాం... నువ్వు పడుకో... నాలు గ్గంటలకు నిన్ను లేపి నేను పడుకుంటా.”

“సరే.”

“వెపన్ లోడ్ చేసి ఉంది. బయటకి తీసి రెడీగా పెట్టుకో.”

“సరే.”

వాట్సప్ సంభాషణ ముగిసింది.

“సిగిరెట్ తాగుదామా?” రమణ అడిగాడు.

“బయటకెళ్తే లెఫ్ట్ సైడ్ ఎల్లండి సార్... రైట్ సైడ్ లోయ... కనిపించదు జాగర్త... లెఫ్ట్ సైడ్ చెట్టుంది. అక్కడ కాల్చుకోండి. పాస్ పోసుకున్నా అక్కడే పోసు కోండి,” పడుకున్నట్లుగానే నోరు మాత్రం కదిపి చెప్పాడు.

ఇద్దరం బయటకొచ్చాం. చీకటి... మంచు... ఒక్కసారి చలి చెళ్లున కొట్టింది. జాగ్రత్తగా అడుగులో అడుగేసుకుంటూ వెళ్తే చెట్టు అస్పష్టంగా కనిపించింది. గజగజా వణుకుతున్న పెదవులకు సిగిరెట్ కాస్త వెచ్చదనాన్నిచ్చింది. సిగిరెట్ తాగుతున్నంతసేపు ఇద్దరం ఏం మాట్లాడుకోలేదు.

లోపలికొచ్చాం. కంటైనర్‌లో మూలగా మురికిగా సొట్టపడిన బిందె, గ్లాసు. నీళ్లు తాగాం. అతను పూర్తి నిద్రలోకి జారుకున్నాడు అని చిన్న గురక శబ్దం చెప్తోంది.

ఎందుకో ధైర్యంగా అనిపించింది. టైమ్ తొమ్మిదవు తోంది. ఇంకెంత ఇంకొక ఎనిమిది గంటలు. వెపన్ తీసి తల క్రింద పెట్టుకున్నాను. దానిపైన బ్యాగ్.

“గుడ్ నైట్,” రమణకు చెప్పి పడుకున్నాను. ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు.

ఆటో వెళ్తున్న గడగడగడ శబ్దానికి మెలకువ వచ్చింది. చప్పున తడిమి చూస్తే వెపన్ భద్రంగా ఉంది. పక్కన రమణ ఒంటిమీద తెలివి లేకుండా పడుకుని ఉన్నాడు. మిన్నా పడుకున్న చాప వైపు చూసాను. అతను లేడు. దిగ్గున కూర్చున్నాను. కూర్చోగానే అర్థమైన విషయం, కంటైనర్ తలుపులు బార్లా తెరిచి ఉన్నాయి. బయట వెలుతురుగా ఉంది. తెల్లవారిపోయింది. ఎండ తెలుస్తోంది. కంటైనర్ రాత్రి ఉన్నట్లు లేదు. శుభ్రంగా ఉంది. అన్నీ అమర్చి శుభ్రంగా. మూలనున్న దేవుడి పటం దగ్గర గుగ్గిలం కడ్డీ వెలుగుతోంది. అడవి గుగ్గిలం. ప్రశాంతమైన వాసన వస్తోంది...

“రమణా... రమణా...” లేపాను.

రమణ చప్పున లేచి కూర్చున్నాడు. నాకర్థమయి నట్లే అతనికి అర్థం కావటానికి ఒక నిమిషం పట్టింది. ఇద్దరం లేచి బయటికొచ్చాం.

ఆ దృశ్యాన్ని నేనెప్పటికీ మరిచిపోలేను.

మేమొక కొండ అంచున ఉన్నాం. ఒక ఆరొందల గజాలు చదును చేసిన స్థలం. ఒక అడవి చెట్టు... దానికి కొంత దూరంలో కంటైనర్... రంగు వెలిసి... పాడు బడిన కంటైనర్... రాత్రి మేం తలదాచుకున్న కంటైనర్.

కుడివైపు లోయ. పే...ద్ద లోయ. అక్కడ్నుంచి చూస్తూ ఉంటే... మనసునిండా ప్రశాంతత. లోయంతా పసుపురంగుతో నిండిపోయి ఉంది. అవేం పూలో నాకు తెలీదు. కానీ లోయ మొత్తం పూలు. అక్కడక్కడా మెట్ల లాగా చెక్కిన కమతాలు. ఆ కమతాలకు దగ్గరలో ముప్పై, నలభై గుడిసెలున్న ఊర్లు. దూరంగా, విసిరేసినట్లుగా, ప్రకృతి ఒడిలో, ఒక పెద్ద బంతిపువ్వు మధ్యలో ఊదా రంగు తుమ్మెద వాలి తేనె గ్రోలుతున్నట్లు, కనుచూపుమేరా కొండలు. నిర్మలమైన ఆకాశం. మాక్కొంచం దూరంలో రోడ్డు ఉండి ఉండాలి. ఆగీ ఆగీ మోటారు శబ్దాలు, మనుషుల మాటలు వినిపిస్తున్నాయి.

బైక్ శబ్దానికి ఇద్దరం తలతిప్పి చూసాం. మిన్నా...

పలకరింపుగా నవ్వుతూ, “లెగిసారా సార్, మీకే టిఫిన్ తేవడానికెళ్లాను,” బండి స్టాండ్ వేసి ముచ్చి సంచితో వస్తూ అన్నాడు.

“పళ్లు తోమీయండి సార్... ఇడ్లీ వేడిగుంది...”

రెండు వేపపుల్లల్ని అందించాడు.

మేం కాలకృత్యాలు ముగించాం. చెట్టుకు వెనక చేతిపంపు ఉంది. నీళ్లు వెచ్చగా ఉన్నాయి. స్నానం అయింది. ఇంకొకరి టవల్, ఇంట్లోవాళ్లదైనాసరే ముట్టు

కోని నేను... రమణ స్నానంచేసి పులిమేసిచ్చిన టవల్‌తో స్నానం కానిచ్చాను.

నిజంగానే ఇడ్లీ బావుంది. వేడిగా, రుచిగా, ఆ పల్చని చట్నీ... రెండు ఉల్లిపాయముక్కలు.

చేతులు కడుక్కుని, బ్యాగ్ చేతిలోకి తీస్కుంటూ వెయ్యి రూపాయలు తీసి మిన్నాకు ఇచ్చాను.

మిన్నా నవ్వాడు.

"వద్దు సార్..."

"అలాక్కాదు. ఖర్చులకు పనికొస్తాయి ఉంచు."

"వద్దు సార్... నాక్కావల్సిన డబ్బులున్నాయి నాదగ్గర."

ముచ్చటేసింది. గౌరవం కలిగింది.


"సారీ మిన్నా... చాలా భయంతో నీదగ్గరకొచ్చాం."

"తెలుసు సార్... మీరు పోలీసోళ్లు... లోపల పుస్తకాలు చూసి ఇంకా బయపడుంటారు."

నాకేం మాట్లాడాలో అర్థంకాలేదు. రమణ మొహం చూసే ధైర్యం చెయ్యలేకపోయాను.

"కొండమీద ఉన్నోళ్లందరూ అన్నల మనుషులు కాదు సార్... మేం మీలాటి మనుషులమే. మాకు మంచి పొలముంది సార్... మా నాన, అమ్మ, మాయన్న నేను, మా తమ్ముడు... అగో..." అని లోయలో ఒక గ్రామంవైపు చూపించాడు.

"అదే మా ఊరు... డబార్‌సింగి. అక్కడే ఉండే వాళ్లం. మాకు పెద్దగా ఏం తెలీద్సార్... పోడు వ్యవసాయం. పండించిన గింజల్ని అరుకు, మారేడుమిల్లి సంతలోన అమ్మడం, హాయిగా ఉండడం. మా నాన్న మా ముగ్గురన్నదమ్ముల్ని బాగా చదివించాడు . మాయన్న అన్నల్లోనకెళిపోయాడు. ఎలగ జరిగిందంటే చెప్పలేను. మాకు తెలిసినప్పుడుకే అందులోనకెళిపోయినాడు. నాకు కుటుంబం లేదు... జనమే నా కుటుంబం, నా మీద ఆశలుపెట్టుకోవద్దన్నాడు. అలాగెళ్లినోడు ఎక్కడో ఛత్తీస్‌ఘడ్‌లోన రెండు చేతులు, మొకము కుళ్లిపోయి... శవంగా వైజాగ్ కె.జి.హెచ్.ల తేలినాడు. నేను ఎమ్మే ఇంగ్లీష్ లిటరేచర్. మీరు చూసిన పుస్తకాలన్నీ నేను ప్రూఫ్



చూస్తాను. తప్పదు. ఇక్కడ బతకాలి. మీరైనా ఆళ్లైనా బయ పెడుతూనే ఉంటారు. అగో అటు చూడండి."

మళ్లీ లోయవైపు చూపించాడు. అటే చూస్తూ మాట్లాడుతున్నాడు.

"ఇక్కడ ఉన్నోళ్లు ఇక్కడే ఉండి, కిందున్నోళ్లు కొండెక్కకుండా ఉంటే ఈ సమస్యే లేదుకదా సార్... ఎవరి బ్రతుకు ఆళ్లు బ్రతుకుతాము కదా. అలాగున్నంత సేపు అందరం బాగున్నాం కదా. మూడుపూటలా తిండికోసమే కదా మేమైనా, మీరైనా పని చేసుకునేది. మీకు జీతం వస్తాది, మాకు బత్తెం వస్తాది. గవర్నమెంటు అనుకుంటే ఎవరి పని ఆళ్లు చేసుకోవడం ఎంతసేపు? ఇక్కడి భూములు, గనులు, చెట్లు, సంపద పెద్దోళ్లకు కావాలి. ఆళకు గవర్మెంటు కొమ్ముకాస్తాది. అలాంటోళ్ల ప్రాణాలు అన్నలక్కావాలి. ఈ కొండల్లోట పుట్టిన మాకూ, ఉజ్జోగానికొచ్చిన మీకూ ఏ పాపం తెలదు. ఒకప్పుడు పోలీసులంటే కోపముండీది. తర్వాత అన్నలమీద కోప మొచ్చింది. ఇప్పుడు ఇద్దరిమీదా జాలేస్తంది. అంతే."

నిశబ్దం... ఏం మాట్లాడాలో తోచలేదు.

"మాయన్న సచ్చిపోయింతర్వాత, మా నాన కుదేలయిపోయాడు. బెంగతోటి మాయమ్మ చచ్చిపో యింది. మానాన నాకు ఎటైన ఎళ్లి ఉజ్జోగం చేస్కో మంటాడు. నాకు మా నానను వదలబుద్ధి కాదు, అదే గొడవ..." నవ్వాడు.

"బయల్దేరండి సార్... అరగంటో, గంటో బస్సొచ్చే స్తాది."

మమ్మల్ని జాగ్రత్తగా బస్టాండ్ దగ్గర దింపాడు. మనుషులు తిరుగాడుతున్నారు. ఆ ప్రాంతం, ఊరు కొత్తగా కనిపిస్తోంది. డిమ్మిరి కొట్టు దగ్గర జనం మూగి ఉన్నారు. టీ వ్యాపారం నడుస్తోంది.

"నేనెల్తాను సార్... బయమేటి పడకండి. మీరు ఫలానా అని నేనెవరికీ చెప్పను." బండి కిక్కు కొట్ట బోయాడు.

"మిన్నా..."

ఏంటన్నట్లు చూసాడు..

"మేం పోలీసులం అని తెలుసు... మా దగ్గర వెపనుంటుందని తెలుసు. మీ ఇంట్లో రాత్రి మాకు చోటివ్వకపోతే మీకొచ్చిన నష్టంలేదు. అవసరం అసలే లేదు. ఎందుకు రిస్క్ తీసుకున్నారు?" ఈసారి లోపల నుండి నిజాయితీగా వచ్చిన మర్యాదతో అడిగాను.

మిన్నా చల్లగా, నిర్మలంగా నవ్వాడు.

"రిస్క్ ఏంలేదు సార్... సాయం... మేం కొండదిగి కాలేజీల వరకు ఎల్లడమే కనాకష్టం. అలాంటిది నా తమ్ముడు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మెదడుకు డిగ్రీ ఉంది కానీ, మొకానికి ఉండదు కదా... మాతో ఎవరూ అంత తొందరగా కలవరు సార్... నేను బగవంతుడ్ని నమ్ముతాను సార్... నేనిక్కడ మీలాంటోళ్లకి నాకు చేతనైన సాయం చేస్తే... ఒంటరిగా అంత పెద్ద నగరంలో బతుకుతున్న నా తమ్ముడికి అవసరానికి ఎవళ్లో ఒకరు సాయం చెయ్యకపోతారా... అన్న చిన్న ఆశ... అంతే... జాగర్త సార్..." కిక్కు కొట్టి సర్రున వెళ్లిపోయాడు.

నేను రమణ చాలాసేపు ఆలోచనగా బస్టాండ్‌లో కూర్చుండిపోయాం. బస్సొచ్చింది. బస్సెక్కబోతూ ఉంటే రమణ చప్పున దిగి డిమ్మిరి కొట్టువైపు పరిగెత్తడం మొదలుపెట్టాడు.

"ఎక్కడికీ?" అరిచాను.

ఆగాడు.

"డిమ్మిరి చిన్నకొడుకు నంబరు తీస్కుంటాను... హైదరాబాద్‌లో మా తమ్ముడున్నాడు కదా... ఆడికివ్వ డానికి..."

సమాధానం చెప్పి మళ్లీ డిమ్మిరికొట్టు వైపు పరిగెత్తాడు.

నేను బస్సు విండో సీట్లో కూర్చుని ఎడమవైపు లోయ ప్రాంతాన్ని చూసాను.

ఇప్పుడంతా స్పష్టంగా కనిపిస్తోంది. ఫోన్‌లో సిగ్నల్ అన్నీ పాయింట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ❁

www.techinsuranceinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

HEALTH INSURANCE FOR CORPORATIONS

VISITORS INSURANCE

BUSINESS INSURANCE

COMMERCIAL PROPERTY INSURANCE

PROTECT THE THINGS THAT MATTER MOST!

MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664



జలపతి

# తెలుగు చిత్రసీమలో కొత్త సంగీతం

***తెలుగు చిత్రసీమలో చాలా ప్రయోగాలు జరిగాయి, ఇంకా జరుగుతున్నాయి కూడా. అయితే సంగీత దర్శకుల విషయంలో మాత్రం పరిశ్రమలో ప్రయోగాలు తక్కువే. ఒక సంగీత దర్శకుడు విజయవంతమైతే, అతడే ఏళ్లపాటు సినిమాలకు సంగీత దర్శకుడిగా కొనసాగుతాడు. ఇదేదో ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిన సంప్రదాయం కాదు, సినీ పరిశ్రమలో అనాది నుంచి వస్తున్న, కనిపిస్తున్న పోకడ ఇది.***

ఘంటసాల, ఇళయరాజా నుంచి ఇప్పటి తమన్ వరకు ఇదే పోకడ కనిపిస్తోంది. గాయకుల విషయంలో చేసినన్ని ప్రయోగాలు, సంగీత దర్శకుల విషయంలో చేయడం లేదు దర్శక-నిర్మాతలు. కొంతమంది సెంటిమెంట్ పేరిట ఒకే సంగీత దర్శకుడ్ని కొనసాగిస్తుంటే, మరికొంతమంది హీరోల ఆదేశాలకు లోబడి పనిచేస్తున్నారు.

ఒకప్పుడు పెద్ద సినిమాలకు పనిచేస్తే తమన్ పనిచేయాలి, లేదంటే దేవిశ్రీ ఉండాలి. కానీ ఇప్పుడీ పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. తమన్, దేవిశ్రీ వెంట పడే సంస్కృతి బాగా తగ్గింది. ఒకే సంగీత దర్శకుడికి పరిమితం అవ్వకుండా కొత్త సంగీతం కోసం పరితపిస్తున్నారు తెలుగు దర్శక-నిర్మాతలు. ఈ విషయంలో హీరోలు కూడా కొత్తదనం కోరుకోవడం శుభ పరిణామం. ఇందులో భాగంగా పెద్ద సినిమాలకు పెద్ద సంగీత దర్శకులు కాకుండా, ఊహించని వ్యక్తులు సంగీతం అందించే అవకాశాలు అందుకుంటున్నారు.

ఉదాహరణకు అట్లీ-బన్నీ సినిమానే తీసుకుంటే సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించి ఎవ్వరూ కలలో కూడా ఊహించని పేరు ఇది. అంతెందుకు అతడు కూడా ఊహించలేదు. అట్లీ-అల్లు అర్జున్ సినిమా అవకాశం వస్తుందని తను కలలో కూడా ఊహించలేదని, ఇది తనకు గొప్ప అవకాశం అని అన్నాడు. అయితే ఈ సినిమాకు అతడు అర్హుడే. ఎందుకంటే, అతడు సాధించిన ఘనతలు అలాంటివి. కేవలం 19 ఏళ్లకే సంగీత ప్రపంచంలో తన మార్కు చూపించాడు సాయి అభ్యంకర్. అతడు స్వరపరిచిన మ్యూజిక్ వీడియోలు యూట్యూబ్‌లో సంచలనాలు సృష్టించాయి. అలా చిన్న చిన్న మ్యూజిక్ వీడియోల నుంచి తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టిన అభ్యంకర్, కొన్ని సినిమాలకు హిట్ మ్యూజిక్ అందించాడు. డూడ్ అనే సినిమాకు ఇతడు అందించిన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

దీంతో కోలీవుడ్ నుంచి అభ్యంకర్‌కు వరుసగా అవకాశాలు వచ్చిపడ్డాయి. అలా తమిళ సినిమాలతో తీరికలేకుండా ఉంటున్న టైమ్‌లోనే అల్లు అర్జున్-అట్లీ

సినిమా అవకాశం అతడి తలుపు తట్టింది. సంగీతంతో తిరుగులేని విజయాలు సొంతం చేసుకున్న ఇతడి సత్తాను అట్లీ-బన్నీ గుర్తించారు. పిలిచి మరీ అవకాశం అందించారు. నిజానికి మార్కెట్లో చాలామంది సంగీత దర్శకులున్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న తమ సినిమాకు లోకల్ టాలెంట్ నుంచి ఏఆర్ రెహ్మాన్ వరకు ఎవరినైనా తీసుకోవచ్చు. కానీ బన్నీ-అట్లీ మాత్రం అభ్యంకర్‌ను నమ్మారంటే, ఈ కుర్రాడి సత్తా ఏంటో ఇట్టే ఊహించుకోవచ్చు.

ఇలా కొత్త సంగీతాన్ని పరిచయం చేసేందుకు టాలీవుడ్ మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. మొన్నటికిమొన్న *ఆంధ్రా కింగ్ తాలూక* సినిమా కోసం వివేక్-మెర్విన్‌ను తెరపైకి తీసుకొచ్చారు. అప్పటివరకు ఆ సంగీత దర్శకుల గురించి సగటు తెలుగు ప్రేక్షకుడికి తెలియదు. కానీ హీరో రామ్ పోతినేని, పట్టుబట్టి వాళ్లను తన సినిమాలోకి తీసుకొచ్చాడు. ఈ సంగీతద్వయం అందించిన మ్యూజిక్ సినిమాకు ఓ కొత్తదనం తీసుకొచ్చింది. బాక్సాఫీస్ బరిలో సినిమా పరాజయం పాలై ఉండొచ్చు కానీ అందులో సంగీతం, మరీ ముఖ్యంగా వీళ్లను తీసుకోవాలనే రామ్ నిర్ణయం విఫలమవ్వలేదు. *నువ్వుంటే చాలే..., చిన్ని గుండెలో...* లాంటి పాటలు యూట్యూబ్‌లో రికార్డు స్థాయిలో వీక్షణలు పొందాయి. తెలుగు ప్రేక్షకులు ఈ పాటల్ని తమ చెవులారా ఆస్వాదించారు.

తెలుగు సినిమాకు ఎప్పుడో కొత్తదనం తీసుకొచ్చాడు హేషమ్ అబ్దుల్ వహాబ్. మలయాళ చిత్ర సీమ నుంచి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ కంపోజర్, వస్తూనే తనదైన సంగీతాన్ని తెలుగు శ్రోతలకు పరిచయం చేశాడు. ఖుషి సినిమాకు ఇతడు అందించిన సంగీతానికి ఊహించని స్పందన వచ్చింది. ఇక అక్కడ్నుంచి హేషమ్‌కు అవకాశాలు వరుసకట్టాయి. అలా హాయ్ నాన్నతో మరో మెట్టు ఎదిగాడు ఈ సంగీత దర్శకుడు. *మనమే, 8 వసంతాలు, ది గర్ల్ ఫ్రెండ్* సినిమాలకు సంగీతం అందించాడు. *ది గర్ల్ ఫ్రెండ్* సినిమాకు ఇతడు కంపోజ్ చేసిన *నీవే నీవే కదా...* అనే సాంగ్ కుర్రకారును ఓ ఊపు ఊపేసింది.

ఇక హర్షవర్ధన్ రామేశ్వర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. పాటల కంటే, తన నేపథ్య సంగీతంతో



ఆకట్టుకున్న అరుదైన సంగీత దర్శకుడితడు. దర్శకుడు తీసిన సన్నివేశాన్ని తన సంగీతంతో రెట్టింపు మెరుగ్గా చేయడం ఇతడి ప్రత్యేకత. అర్జున్‌రెడ్డి సినిమా దీనికి సిసలైన ఉదాహరణ. తమిళనాడుకు చెందిన ఈ సంగీత దర్శకుడు, చేసేది చిన్న సినిమానా పెద్ద సినిమానా అనే విషయం పట్టించుకోకుండా పనిచేస్తాడు. శక్తివంచన లేకుండా సంగీతం అందిస్తాడు. ఆ కష్టమే, అతడ్నిప్పుడు పెద్ద సినిమాల రేసులో నిలబెట్టింది. ప్రస్తుతం అతడు స్పిరిట్ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. అంతేకాదు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దృష్టిలో కూడా పడ్డాడు. వెంకీతో త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఆదర్శ కుటుంబం సినిమాకు ఇతడే సంగీతం అందించబోతున్నాడు. ఇతడ్ని తమిళ, మలయాళ మేకర్స్ కూడా వదులుకోవడానికి ఇష్టపడడం లేదు. వరుసగా అవకాశాలిస్తూనే ఉన్నారు. అలా దక్షిణాదిన బిజీ సంగీత దర్శకుడిగా మారిపోయాడు హర్షవర్ధన్ రామేశ్వర్.

కేజీఎఫ్ సినిమాతో రవి బస్రూర్ పేరు మారుమోగిపోయింది. ఇతడు కూడా హర్షవర్ధన్ రామేశ్వర్ తరహాలో తన పాటలతో కంటే నేపథ్య సంగీతంతో శ్రోతల్ని, పరిశ్రమల్ని ఆకట్టుకుంటున్నాడు. 42 ఏళ్ల ఈ సంగీత దర్శకుడు పుష్కరకాలంగా సినీరంగంలో కొనసాగుతున్నాడు. ఎన్నో సినిమాలకు పనిచేశాడు. బ్రేక్ కోసం ఎదురుచూశాడు. తనకు ఎప్పటికైనా కన్నడ సినిమానే బ్రేక్ ఇస్తుందని నమ్మాడు. అదే నిజమైంది. *కేజీఎఫ్ ఛాప్టర్-1* సినిమా రవి బస్రూర్‌ను రాత్రికిరాత్రి సంగీత ప్రభంజనంగా మార్చేసింది. ఆ సినిమా తర్వాత రవి బస్రూర్‌కు మళ్లీ వెనక్కు తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. అప్పటివరకు కన్నడ సినిమాలకే

పరిమితమైన ఈ సంగీత దర్శకుడు, తెలుగు–హిందీ–మలయాళ భాషల్లో సినిమాలు చేయడం మొదలు పెట్టాడు. ప్రతి సినిమాపై తనదైన ముద్ర వేశాడు. ప్రస్తుతం యష్ నటిస్తున్న అంతర్జాతీయ ప్రాజెక్టు టాక్సిక్‌కు సంగీతం అందిస్తున్న రవి, తెలుగులో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఎన్టీఆర్ సినిమా డ్రాగన్‌కు కూడా సంగీతం అందిస్తున్నాడు.

ఈ విషయంలో సంతోష్ నారాయణన్‌ను కూడా తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఓవైపు తమన్, దేవిశ్రీప్రసాద్ లాంటి సంగీత దర్శకుడు పాతుకుపోయి, వరుసగా హిట్స్ ఇస్తున్న సమయంలో తెలుగు చిత్ర సీమలో అడుగుపెట్టాడు సంతోష్ నారాయణన్. తన సంగీతంలో కొత్తదనాన్ని మెల్లమెల్లగా చూపించే ప్రయత్నం చేశాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, ఇతడు తెలుగు సినిమాతోనే తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించాడు. కానీ ఆ తర్వాత కన్నడ, తమిళ సినిమాలకు షిఫ్ట్ అయ్యాడు. ఒక దశలో కోలీవుడ్‌లో పాతుకుపోయాడు. అలాంటి సంగీత దర్శకుడ్ని దసరా సినిమాతో తిరిగి టాలీవుడ్‌కు తీసుకొచ్చాడు నాని. ఆ సినిమాలో సంగీతం చూసి అతడికి తెలుగులో మళ్లీ అవకాశాలు వరుసకట్టాయి.

సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్‌ను కూడా ఇప్పుడిప్పుడే ఆదరిస్తోంది పరిశ్రమ. నిజానికి ఇతడు ఇప్పటోడు కాదు. చాన్నాళ్లుగా పరిశ్రమలో కొనసాగుతున్నాడు. కాకపోతే సరైన బ్రేక్ రాలేదంతే. ఎట్టకేలకు ఫౌజీలాంటి పెద్ద సినిమాకు సంగీతం అందించే అవకాశం అందుకున్నాడు. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకుడు. విశాల్ సంగీతాన్ని చాన్నాళ్లుగా నమ్ముతూ వస్తున్నాడు హను. సీతారామం సినిమాకు ఇతడు అందించిన సంగీతం ఆబాలగోపాలాన్ని అలరించింది. అందుకే ఫౌజీకి కూడా ఇతడ్నే తిరిగి తీసుకున్నాడు. ఈ విషయంలో ప్రభాస్ కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. తెలుగులో *కృష్ణగాడి వీర ప్రేమగాథ, కథలో రాజకుమారి, చాణక్య, వరుడు కావలెను, బచ్చలమల్లి, నారీ నారీ నడుమ మురారి* లాంటి సినిమాలకు సంగీతం అందించాడు విశాల్.

సంగీత దర్శకుడు భీమ్స్‌ది కూడా దాదాపు విశాల్ లాంటి కథే. ఏళ్లుగా పరిశ్రమలో కొనసాగుతున్నప్పటికీ సరైన బ్రేక్ అందుకోలేకపోయాడు. ఇప్పుడిప్పుడే తన సంగీతంతో అందర్నీ ఆకర్షిస్తున్నాడు. పెద్ద పెద్ద సినిమా అవకాశాలు అందుకుంటున్నాడు. ఒకప్పుడు మధ్య శ్రేణి హీరోల సినిమాల్ని దాటి ముందుకెళ్లలేకపోయాడు భీమ్స్. *కెవ్వు కేక, బెంగాల్ టైగర్, నక్షత్రం, గాలోడు, ఏంజెల్* లాంటి సినిమాలకు సంగీతం అందిస్తూ వచ్చాడు. *ధమాకా* సినిమా ఇతడిలోని టాలెంట్‌ను బయట పెట్టింది. ఆ తర్వాతొచ్చిన *బలగం, టిల్లూ స్క్వేర్* సినిమాలు ఇతడ్ని నెక్స్ట్ లెవెల్‌కు చేర్చాయి. ఎప్పుడైతే *సంక్రాంతికి వస్తున్నాం* సినిమా పెద్ద హిట్టయిందో, స్టార్ హీరోల దృష్టిలో పడ్డాడు. ఏకంగా చిరంజీవి నటించిన *మన శంకరవరప్రసాద్‌గారు* సినిమాకు సంగీతం అందించాడు. ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో వరుసగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్న సంగీత దర్శకుడు ఇతడు.

అటు అనిరుధ్ సంగీతానికి టాలీవుడ్ ఎప్పుడో దాసోహమైంది. అతడి డబ్బింగ్ పాటలతోనే చాన్నాళ్ల పాటు తెలుగు శ్రోతలు పండగ చేసుకున్నారు. ఆ తర్వాత అతడ్ని నేరుగా టాలీవుడ్‌లోకి తీసుకొచ్చారు. కొలవెరి... సాంగ్‌తో మొత్తం భారతదేశాన్ని ఓ ఊపు ఊపిన అనిరుధ్, ఆ తర్వాత వరుసగా తమిళ సినిమాలకే సంగీతం అందిస్తూ వచ్చాడు. అప్పటికే విజయవంతమైన సంగీత దర్శకుడిగా పేరు తెచ్చుకున్న అనిరుధ్‌ను తెలుగు చిత్రసీమకు పరిచయం చేసిన ఘనత త్రివిక్రమ్‌కే దక్కుతుంది. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన అజ్ఞాతవాసి సినిమాతో తెలుగు సినిమాలో అడుగు పెట్టాడు అనిరుధ్. సినిమా పరాజయం పాలైనా, అనిరుధ్ సంగీతం నిరాశపరచలేదు.

ఇక అక్కడ్నుంచి అడపాదడపా తెలుగులో సినిమాలు చేస్తూనే ఉన్నాడు ఈ కంపోజర్. *జెర్సీ గ్యాంగ్ లీడర్, దేవర, కింగ్డమ్*... ఇలా పెద్ద సినిమాలకు సంగీతం అందిస్తూనే ఉన్నాడు. సినిమా సంగీతంలో కొత్తదనం కోరుకునే మేకర్స్ ఎవరైనా అనిరుధ్ పేరును పరిశీలించకుండా ఉండరు. అంతలా టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నాడు ఈ సంగీత దర్శకుడు. ప్రస్తుతం ఈయన తెలుగులో మేజిక్, ది

ప్యారడైజ్ సినిమాలకు సంగీతం అందిస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్, అల్లు అర్జున్ కాంబినేషన్‌లో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రానికి కూడా అనిరుధే సంగీతం.

వివేక్‌సాగర్, జీవీ ప్రకాశ్‌కుమార్‌లాంటి సంగీత దర్శకుల్ని కూడా తెలుగు సినిమా అప్పుడప్పుడు ప్రయత్నిస్తూనే ఉంది. తెరపై విభిన్నమైన సంగీతాన్ని వినిపించడంలో వీళ్లిద్దరూ ఇద్దరే. మరీ ముఖ్యంగా ఈ ఇద్దరికీ ఉన్న సారూప్యత ఏంటంటే, మెలొడీలు ఇవ్వడంతో అటు వివేకసాగర్, ఇటు జీవీ ప్రకాశ్ ఇద్దరూ ఉద్దండులే. దీనికితోడు ఎమోషనల్ నేపథ్య సంగీతం అందించడంలో కూడా తమకంటూ ఓ ప్రత్యేకత సాధించారు ఈ ఇద్దరు సంగీత దర్శకులు.

పెళ్లిచూపులు సినిమాతో పరిశ్రమను ఆకర్షించిన ఈ తెలుగు సంగీత దర్శకుడు, ఈ నగరానికి ఏమైంది, సమ్మోహనం, బ్రోచేవారెవరురా, రాజరాజచోర, అంటే సుందరానికి, నీతో, శ్వాగ్, శుభం లాంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. తమ సినిమాలో సంగీతం ప్రత్యేకంగా వినిపించాలని కోరుకునే మేకర్స్‌కు ఇతడు కేరాఫ్ అడ్రస్. అటు జీవీ ప్రకాశ్ కూడా 2008 నుంచి తెలుగు సినిమాలకు సంగీతం అందిస్తూ, తన ప్రత్యేకతను చాటుకుంటున్నాడు. ఒకదశలో పూర్తిగా తమిళ సినిమాకే పరిమితమైపోయినప్పటికీ, సర్ సినిమాతో తిరిగి తెలుగులో సత్తా చాటాడు. లక్కీ భాస్కర్ సినిమాకు అతడు అందించిన సంగీతం ప్రత్యేక ఆదరణ పొందింది. ప్రస్తుతం తెలుగులో డిమాండ్ ఉన్న సంగీత దర్శకుల్లో ఒకడిగా మారాడు ప్రకాశ్.

అజనీశ్ లోక్‌నాథ్ కూడా తన డిఫరెంట్ సౌండింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. కన్నడ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ఈ సంగీత దర్శకుడు, కిరాక్ పార్టీతో తెలుగులో అడుగుపెట్టాడు. నన్ను దోచుకుందువటే, విరూపాక్ష, మంగళవారం లాంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే ఈ సినిమాలన్నీ ఒకెత్తు కాంతార సినిమా మరో ఎత్తు. ఈ ఒక్క సినిమా అజనీశ్‌ను దేశ వ్యాప్తంగా పరిచయం చేసింది. మాస్-మెలొడీలాంటి లెక్కలు ఈయన దగ్గర ఉండవు. ఈయనతోపాటు కన్నడ నుంచి వచ్చిన గౌర-హరి, అనుదీప్‌దేవ్ లాంటి సంగీత దర్శకులు కూడా అప్పుడప్పుడు మెరుస్తున్నారు.



ఇక చివర్లో చెప్పుకున్నా, ఏమాత్రం తక్కువ చేయడానికి వీల్లేని పేరు ఏఆర్ రెహ్మాన్. దశాబ్దాలుగా భారతీయ చిత్రసీమలో కొనసాగుతున్నారు ఏఆర్ రెహ్మాన్. కోలీవుడ్, బాలీవుడ్‌లో తన సత్తా చాటారు. భారతీయ అవార్డుల నుంచి ఆస్కార్ వరకు ఎన్నో అందుకున్నారు. కానీ టాలీవుడ్‌లో మాత్రం ఆయన ప్రభావం తక్కువ. రెహ్మాన్ కంపోజ్ చేసిన ఎన్నో పాటలు డబ్బింగ్ వెర్షన్లుగా తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి తప్ప, ఆయన నేరుగా తెలుగులో సినిమాలు చేసింది తక్కువ. ఒకదశలో ఆయన టాలీవుడ్‌కు పూర్తిగా దూరమయ్యారు. అలాంటి సంగీత దర్శకుడ్ని కూడా ఇప్పుడు టాలీవుడ్ విడిచిపెట్టడంలేదు. సుదీర్ఘ విరామం తర్వాత పెద్ది సినిమాకోసం ఏఆర్ రెహ్మాన్‌ను తెలుగు చిత్రసీమకు తీసుకొచ్చారు. ఈ సినిమా కోసం ఆయన స్వరపరిచిన చికిరి పాట ఎంత పెద్ద హిట్టయిందో చిన్నపిల్లాడ్ని అడిగినా చెబుతాడు. దీంతో టాలీవుడ్‌లో ఏఆర్ రెహ్మాన్ హవా మొదలైంది. ప్రస్తుతం చాలా తెలుగు సినిమాలు ఆయన చుట్టూ తిరుగుతున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటనలూ రాబోతున్నాయి.

మొత్తంగా చూసుకుంటే, ఒకే సంగీత దర్శకుడి వెంటపడడం అనే పద్ధతి నుంచి టాలీవుడ్ మెల్లమెల్లగా బయటకొచ్చింది. సకాలంలో సంగీతం అందిస్తాడా లేదా, ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అనే అనుమానాలు పక్కనపెట్టి, కొత్త సంగీత దర్శకుల్ని ప్రయత్నిస్తోంది. ఫలితంగా తెలుగు సినిమాల్లో ఈమధ్య కాలంలో కొత్త సౌండింగ్ వినిపిస్తోంది.

# Unveiling The Box Of Your Luxury Home

## SESHAIAH BELLAM
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**